మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
మీ..
9848334101
8333000509
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్

సంపుటి 10 | సంచిక 104 | కర్నూలు | శుక్రవారం 09 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## సీఎం చంద్రబాబు భద్రతపై డీజీపీ కీలక ఆదేశాలు



అమరావతి, మే 08(శ్రీచక్ర.): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెక్యూరిటీ విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ ఉన్నతాధికారులను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. సెక్యురిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని.. ఎక్కడా రాజీ పడ వద్దని ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచన చేశారు. అలాగే జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లాల ఎస్పీలను ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి డీజీపీ హరీష్ కుమార్ తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తనదైన శైలిలో స్పందించారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన మేర భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకార చర్యలకు భారత్ దిగిన సంగతి తెలిసిందే. అనంతరం వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణతోపాటు వీఐపీల భద్రతపై గురువారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ప్రస్తుత పరిస్థితులతోపాటు తదుపరి తీసుకోవాల్సిన భద్రత చర్యలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్డాతోపాటు పలువురు కీలక ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత విషయంపై కీలక సమీక్ష నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదు స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో 100 మంది వరకు మరణించినట్లు కేంద్రం ప్రకటించింది. భారత్ తీసుకున్న ఈ చర్యలు అనంతరం కేంద్రం హోం మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రాలకు కేంద్ర మంత్రి అమిత్ షా పలు కీలక సూచనలు చేసిన సంగతి తెలిసిందే.

## ముగిసిన అఖిలపక్ష సమావేశం..



న్యూఢిల్లీ:(శ్రీచక్ర.) ప్రధాని నరేంద్ర మోదీ అఖిల పక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్‌పై కీలక సందేశం ఇచ్చినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్‌తో పోరులో ప్రతిపక్షాలు తమతో కలిసి నడవాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. గురువారం జరిగిన సమావేశం సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రశంసలు కురిపించాయి. భారత సైన్యం పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదుల స్థావరాలను కూల్చడంపై హర్షం వ్యక్తం చేశాయి. ఆపరేషన్ సిందూర్ గురించి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక విషయాలు వెల్లడించారు. నిన్న

### ప్రధాని మోదీ కీలక సందేశం

పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాదుల స్థావరాలపై జరిగిన దాడుల్లో .. 100 మంది దాకా ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలిపారు. ఏప్రిల్ 22 పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా ఈ దాడులు జరిగినట్లు పేర్కొన్నారు. కాగా.. మంగళవారం అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ మొదలైంది. మొత్తం 9 ఉగ్రవాదుల స్థావరాలపై మిస్సైళ్ల వర్షం కురిసింది. 25 నిమిషాల్లో ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్, మంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ నుంచి రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే వచ్చారు. త్రిణముల్ కాంగ్రెస్ నుంచి సందీప్ బందోపాధ్యాయ.. డీఎంకే నుంచి టీఆర్ బాలు.. సమాజ్ వాదీ పార్టీ నుంచి రామ్ గోపాల్ యాదవ్.. ఆప్ నుంచి సంజయ్ సింగ్.. శివ సేన నుంచి(యూబీటీ) సంజయ్ రౌత్ తదితర పార్టీల వారు హాజరయ్యారు.

## ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు



- మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది
- స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్ జి యూనిట్
- రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎఫ్ డిఐ శ్రీసిటీ ఎల్ జి యూనిట్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఎపి
- ఎల్ జి శ్రీసిటీ యూనిట్ కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ

తిరుపతి:(శ్రీచక్ర.)రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఒఉ ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఒఉ ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఒఉ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, ఒఉ, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ నేను హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. ఒఉ ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన –సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదు?ఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు; మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం.

## లిక్కర్ స్కాంలో కొత్త మలుపు.. రంగంలోకి ఈడీ



అమరావతి, మే 8(శ్రీచక్ర.): ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎంట్రీ ఇచ్చింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదుకు రంగం సిద్ధం చేసింది ఈడీ. పీఎమ్ఎల్ఏ సెక్షన్ కింద కేసు నమోదుకు తమకు డాక్యుమెంట్లు కావాలని సిట్ అధిపతి, విజయవాడ సీపీకి ఈడీ లేఖ రాసింది. అలాగే కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, ఇప్పటి వరకు సీజ్ చేసిన బ్యాంక్ అకౌంట్లు వివరాలు పంపాలని ఈడీ కోరింది. రాష్ట్రంలో పెను దుమారం రేపుతోన్న లిక్కర్ స్కాంకు సంబంధించి సిట్ ఇప్పటికే ఎంతో సమాచారాన్ని సేకరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో పాటు ఆయన పీఏ పైలా దిలీప్‌ను అరెస్ట్ చేసింది. వారిని కస్టడీలోకి తీసుకుని లిక్కర్ స్కాంకు సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. అలాగే ఈ కేసులో మరికొన్ని అరెస్ట్‌లు కూడా జరిగాయి. ఈ కేసుకు సంబంధించి పలువురికి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు వారిని విచారించారు కూడా. లిక్కర్ స్కాం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ తమకు మధ్యంతర రక్షణ కల్పించాలని ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టులను కోరినప్పటికీ వారికి నిరాశే ఎదురైంది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా సుప్రీంను ఆశ్రయించారు. అయితే ఏపీ హైకోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నందున అక్కడ తేల్చుకుని రావాలని సుప్రీం సూచించింది. అయితే ఈ ముగ్గురు నిందితులకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో వెంటనే వారు ఈరోజు సుప్రీంలో పిటిషన్ వేశారు. మధ్యంతర రక్షణ కల్పించాలని కోరారు. అందుకు సుప్రీంకోర్టు కూడా నిరాకరించింది.

## కర్నూలు జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలీ


### రాజ్యసభ మాజీ సభ్యులు వీ. హనుమంతరావు



కర్నూలు, మే 08(శ్రీచక్ర): దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతి సందర్భంగా దామోదరం సంజీవయ్య స్వగ్రామం పెద్దపాడును కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈసందర్భంగా గురువారం నగరంలోని త్రిగుణ క్లార్క్ హోటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ రాజకీయాలలో మచ్చ లేని నాయకుడు దామోదరం సంజీవయ్య అన్నారు. ఆయన సేవలు, గొప్పతనం భవిష్యత్తు తరాలకు తెలియాలంటే ఆయన నివాస స్థలం అయిన పెద్దపాడు గ్రామంలో స్మృతి వనం, లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు. ఆపరేషన్ సింధూర్ పై ప్రజలందరూ భారత ప్రభుత్వానికి, సైన్నికులకు మద్దతుగా ఉండాలన్నారు. సింధూర్ ఆపరేషన్ సైన్నికులు ఆపరేషన్ విజయవంతం తెలియటం హర్షణీయమన్నారు. విలేకర్ల సమావేశంలో కర్నూలు ప్రగతి సమితి అధ్యక్షుడు ఎం శ్రీహర్ష, శ్రీచక్ర మీడియా గ్రూప్ చైర్మన్ డా కె హరినాథ రెడ్డి, మాజీ సీఎం దామోదరం సంజీవయ్య వారసుడు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో 11 మందికి జీవిత ఖైదు

### 5 మందిపై కేసు కొట్టివేత



కర్నూల్ లీగల్, మే 8 ( శ్రీ చక్ర ): పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో 11 మందిపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి గురువారం తీర్పు చేప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు 2017 మే 21వ తేదీన చెరుకులపాడు నారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి కోసానపల్లిలో ఒక పెళ్ళికి హాజరై తర్వాత రామకృష్ణాపురంలో మరొక పెళ్లికి హాజరు కావడానికి రెండు వాహనాలలో బయలుదేరారు. నారాయణరెడ్డి వాహనం క్రిష్ణగిరి రోడ్డు లోని ఒక కల్వర్ట్ రిపేరులో ఉండటంతో కారు నెమ్మదిగా పోతుండగా నిందితులు పక్క ఉన్న పొలం నుండి రెండు ట్రాక్టర్లలో వచ్చి నారాయణరెడ్డి కారును ముందు వెనక నుండి ఢీకొట్టారు. దీంతో కారు ఆగిపోవడంతో మిగిలిన నిందితులు నారాయణరెడ్డితో పాటు ఉన్న సాంబశివుడులను బయటకు లాగి మారణాయుధాలతో, నాటుబాంబులతో దాడి చేసి హత్య చేశారు. నారాయణరెడ్డి కార్ డ్రైవర్ గొల్ల మోహనకృష్ణ ఫిర్యాదు మేరకు క్రిష్ణగిరి పోలీసులు 19 మంది నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ ఛార్జిషీట్ లో ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ. శ్యామ్ బాబు, టిడిపి నాయకురాలు బొజ్జమ్మ పేర్లను చేర్చడంతో వారు హైకోర్టును ఆశ్రయించగా వారి పేర్లను తొలగించడం జరిగింది. దీంతో మొత్తం 16 మందిపై కేసు విచారణ జరిగింది. కోర్టులో 11 మంది నిందితులు కురువ రామాంజనేయులు, రామానాయుడు, కురువ రామకృష్ణ, కోతుల బాలు, కోతుల చిన్న ఎల్లప్ప, కోతుల పెద్ద ఎల్లప్ప, గంటల వెంకట రాముడు, గంటల శీను, భీసన్న గారి రామాంజినేయులు, లక్ష్మణ్ కుమారుడు బీసన్న గారి రామాంజినేయులు, బీసన్న గారి పెద్ద బీసన్నలపై నేరం రుజువు కావడంతో యావజీవ కారాగార శిక్ష, రూ. 1000/- చొప్పున జరిమాన విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పిపి ఎం.వెంకటరెడ్డి వాదించారు.

## సరిహద్దులో టెన్షన్.. టెన్షన్.. రంగంలోకి యుద్ధ విమానాలు

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్– పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. డ్రోన్స్ తో భారత్ పై దాడులకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది. పాక్ దాడులను భారత ఆర్మీ తిప్పికొడుతోంది. రంగంలోకి దిగిన భారత యుద్ధవిమానాలు.. గగనతలంలో నిరంతరం గస్తీ కాస్తున్నాయి. అలాగే, మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను కేంద్రం యాక్టివేట్ చేసింది. మరోవైపు, నియంత్ర రేఖ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతోంది. ఈ క్రమంలో పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. సరిహద్దు దగ్గర అనుమానాస్పదంగా కనిపిస్తే కాల్చివేసేలా భారత ఆర్మీ ఉన్నతాదికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మే 9 వరకు సరహద్దు ప్రాంతాలైన జోధ్‌పూర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాల



# సంపాదకీయం

## పాకిస్తాన్ లెక్క సరిచేసిన మోదీ

పహల్గాం, పఠాన్‌కోట్, రియాసీ వంటి దాడులతో భారత్‌పై ఉగ్రవాద దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల వెనుక పాకిస్థాన్‌లోనిజైషేమహ్మద్,లష్కరేతోయిబా,హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి సంస్థలు నడిపే శిక్షణ శిబిరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ శిబిరాలు ఉగ్రవాదులకు శిక్షణ, ఆయుధాలు, సొరంగాల నెట్‌వర్క్‌ల ద్వారా భారత్‌లోకి చొరబాటు వంటి సౌకర్యాలను అందిస్తున్నాయి. పాకిస్తాన్ వక్రబుద్ధి ఏమాత్రం మారడంలేదు. బోర్డర్‌లో బరి తెగించి వ్యవహరిస్తూనే ఉంది. భారత్–పాకిస్తాన్ సరిహద్దుల్లో యుద్ధ పరిస్థితులు కమ్ముకొస్తున్నా.. తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నా.. ఉగ్ర శిబిరాలే టార్గెట్‌గా ఇండియన్ ఆర్మీ విరుచుకుపడుతున్నా.. దాయాది దేశంలో మార్పు కనిపించడంలేదు. గత కొద్దిరోజులుగా జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. పహల్గామ్ ఉగ్రదాడికి బదులుగా పాక్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపు దాడులు చేపట్టింది. ఉగ్రస్థావరాలపై భారత్ జరిపినదాడుల్లో దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణిం చారు. అదేసమయంలో.. పాక్ రేంజర్లు బోర్డర్‌లో రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల్లో విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ భారత పౌరుల ప్రాణాలు తీస్తున్నారు. ఇండియన్ ఆర్మీ స్ట్రాంగ్ ఎటాక్‌తో.. ఏం చేయాలో అర్థం కాని పాక్ సైన్యం అమాయకులను పొట్టనబెట్టుకుంటోంది. మరోసారి సరిహద్దుల్లో కాల్పులు జరపడంతో 15 మంది భారత పౌరులు మృతి చెందగా..50మందివరకు గాయపడినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది.ఇక.. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. మృతులతోపాటు గాయపడ్డవారంతా పూంచ్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు.గాయపడ్డవారిలోనూ పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. పూంచ్, తంగ్ధర్ సెక్టార్లలో పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులకు పాల్పడుతోందని ఇండియన్ ఆర్మీ తెలిపింది. అయితే.. భారత సైన్యం కాల్పుల్లో పలువురు పాక్ సైనికులు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు.మొత్తంగా.. ఆపరేషన్ సిందూర్‌తో పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వగా.. ఎల్‌వోసీ వెంట గ్రామాలపై విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ పాక్ తన కుట్ర బుద్ధిని ప్రదర్శిస్తోంది.జైషే మహ్మద్ కార్యాచరణ కేంద్రంగా పిలిచే ఈ శిబిరం సరిహద్దుకు 100 కి.మీ. దూరంలో ఉంది. పుల్వామా దాడి సహా అనేక కుట్రలు ఇక్కడ పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ ఈ కేంద్రాన్ని తన నివాసంగా కూడా ఉపయోగిస్తాడు. ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ వంటి నాయకుల కుటుంబాలతో సహా 600 మంది ఉగ్రవాదుల నివాసాలు ఈ క్యాంపస్‌లో ఉన్నాయి. ఆత్మాహుతి దాడులకు శిక్షణ, ప్రణాళికలు ఇక్కడే జరుగుతాయి.జమ్మూకశ్మీర్‌లోని సాంబా సెక్టర్‌కు ఆరు కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం సొరంగాల తవ్వకంలో కేంద్రంగా ఉంది. షకర్గర్ ప్రాంతంలో జైషే, లష్కరేలు సొరంగాల నెట్‌వర్క్‌ను విస్తరించాయి. మత్తు పదార్థాల రవాణా, హిజ్బుల్ ముజాహిద్దీన్ కమ్యూనికేషన్ సెంటర్లు, ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్‌కు పారాగ్లైడింగ్ శిక్షణ వంటివి ఇక్కడ జరుగుతాయి. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్ దాడికి ఇక్కడే ఉగ్రవాదులకు బ్రెయిన్‌వాష్ చేశారునియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం జైషే ఆయుధాగారంగా పనిచేస్తుంది. 125 మందికి శిక్షణ సౌకర్యాలతో, హఫీజ్ అబ్దుల్ షకూర్ నేతత్వంలో నడుస్తుంది. 2016 నగ్రోటా ఆర్మీ క్యాంప్ దాడి, 2023 పూంఛ్, రియాసీ దాడులకు ఈ కేంద్రం బాధ్యత వహించింది. ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ఇక్కడ నిల్వ చేస్తారు.సరిహద్దుకు 30 కి.మీ. దూరంలో 82 ఎకరాల్లో విస్తరించిన ఈ క్యాంపస్ లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తుంది. మదర్సా, మార్కెట్‌లతో సహా 1000 మందికి శిక్షణ సౌకర్యాలు ఉన్నాయి. ఒసామా బిన్ లాడెన్ 2000లో 10 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చాడు. 26/11 ముంబై దాడిలో పాల్గొన్న అజ్మల్ కసబ్ ఇక్కడ శిక్షణ పొందాడు. హఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీ వంటి నాయకులు ఇక్కడ నివసిస్తారు.పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉన్న ఈ శిబిరం లష్కరే లాంచ్‌ప్యాడ్‌గా పనిచేస్తుంది. 150 మందికి శిక్షణ సౌకర్యాలతో, పూంఛ్, రాజౌరి, రియాసీ సెక్టార్లలోకి ఉగ్రవాదులను పంపిస్తుంది. ఖాసీం గుజ్జర్, అనాసీరార్ నేతత్వంలో నడుస్తుంది. 2000 నుంచి పఠాన్ కోటను చేస్తున్న ఈ శిబిరం లష్కరే కీలక కేంద్రం. 250 మందికి శిక్షణ సౌకర్యాలతో, జీపీఎస్, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగంపై శిక్షణ ఇస్తుంది. హఫీజ్ సయీద్ తరచూ ఇక్కడ కొత్త ఉగ్రవాదులను స్వాగతిస్తాడు. పాక్ ఐఎస్ఐ, సైన్యం ఈ కేంద్రానికి ఆయుధాలు సమకూరుస్తాయి. సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం 50 మందికి శిక్షణ సౌకర్యాలను కలిగి ఉంది. మోహద్ ఇర్ఫాన్ ఖాన్ నేతత్వంలో, 1995లో జమ్మూలో వరుస పేలుళ్లకు ఈ కేంద్రం బాధ్యత వహించింది. నివాస భవనాలతో చుట్టుముట్టబడిన ఈ శిబిరం దాడులకు ప్రణాళికలు రచిస్తుంది200 మందికి శిక్షణ సౌకర్యాలతో ఈ క్యాంపస్ పర్వత యుద్ధ తంత్రాలపై శిక్షణ ఇస్తుంది. సయ్యద్ సలాహుద్దీన్ నేతత్వంలో, బోర్డర్ యాక్షన్ టీమ్, స్నైపింగ్ టెక్నిక్‌లు నేర్పిస్తారు. ఆయుధాలు, ప్రచార సామగ్రి పెద్ద ఎత్తున నిల్వ చేస్తారు.జైషే మహ్మద్ యొక్క మరో కీలక శిబిరం, ముఫీ అస్గర్ ఖాన్ కశ్మీరీ నేతత్వంలో నడుస్తుంది. పాక్ ఎస్ఎస్ఐ కమాండోలు ఇక్కడ శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు రవాణా కేంద్రంగా పనిచేస్తుంది.

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్..

విజయవాడ, మే 8, (న్యూస్ పల్స్) తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోందిఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. ప్రస్తుతం 10 నెలల పాలన పూర్తి చేసింది. 11వ నెలలో అడుగు పెట్టింది. ప్రస్తుతం పాలనపై పట్టు సాధించింది. ఈ నెల నుంచి కీలక సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. మరోవైపు మిత్రపక్షాలకు సైతం రాజకీయంగా అవకాశం కల్పించి మరింత పట్టు సాధించాలని చూస్తోంది. జనసేనతో పాటు బిజెపికి అవకాశాలు కల్పించి ఆ రెండు పార్టీలు తమకు వెన్నుదన్నుగా నిలవాలని టిడిపి భావిస్తోంది. అందుకు తగ్గట్టుగా వ్యూహాలు రూపొందిస్తోంది. తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం గా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం హోదాను పవన్ కళ్యాణ్ కు కల్పించారు. మరోవైపు క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు తాజాగా నాగబాబుకు పదవి ఇవ్వడం ద్వారా ఆ స్థానం భర్తీ కానుంది. అయితే ఇదే సమయంలో బిజెపి నుంచి సైతం ఒక మంత్రి పదవి డిమాండ్ వచ్చింది. అందుకే బిజెపికి స్థానం కల్పించేందుకు, నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు విస్తరణ ప్రకటన చేయనున్నారు సీఎం చంద్రబాబు. నాగబాబుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఆయనకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వడమే తరువాయిగా ఉంది. మరోవైపు బిజెపి సైతం మంత్రి పదవి కోరుకుంటుంది.దీంతో మంత్రివర్గ కూర్పు జటిలంగా మారింది.2024 జూన్ లో టిడిపి కూటమిఅధికారంలోకి వచ్చింది. 164 అసెంబ్లీ స్థానాలతో కూటమి అధికారంలోకి రాగలిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలకే పరిమితం అయింది. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. మంత్రివర్గంలో సైతం మూడు పార్టీలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు అవకాశం కలిగింది. బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ కు ఛాన్స్ దక్కింది. తెలుగుదేశం పార్టీ 20 మంది మంత్రి పదవులు దక్కించుకున్నారు. క్యాబినెట్ లో ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. అదే పదవిని నాగబాబు ద్వారా భర్తీ చేయనున్నారు. మరోవైపు టిడిపికి చెందిన ముగ్గురు మంత్రులు పదవులు వదులుకుంటారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా కోస్తా,

ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముగ్గురు మంత్రి పదవుల నుంచి వైదొలుగుతారని ప్రచారం జరుగుతోంది.అయితే ఈసారి మంత్రివర్గంలో చాలామంది సీనియర్లకు అవకాశం చిక్కలేదు. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పదిమంది వరకు క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే టిడిపికి చెందిన ఓ ముగ్గురు మంత్రులపై వేటుపడనున్నట్లు తెలుస్తోంది. సంబంధిత మంత్రులకు ముందుగానే చెప్పుకొచ్చారని.. ఏడాదిలో పనితీరు బాగానే ఉంటే కొనసాగిస్తామని హామీ ఇచ్చారని.. ప్రస్తుతం వారి పరిస్థితి బాగా లేకపోవడంతో మార్చే అవకాశం వచ్చిందని తెలుస్తోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న నేపథ్యంలో ఇటువంటి సాహస నిర్ణయం.. తీసుకుంటారో? లేదో? చూడాలి.

# లోకేష్ కు కీలక బాధ్యతలు



కడప, మే 8, (న్యూస్ పల్స్)మహానాడులోకీలక నిర్ణయం తీసుకొని ఉన్నారా? నారా లోకేష్ కు పట్టాభిషేకం చేయనున్నారా? పార్టీ పగ్గాలు అందించనున్నారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఈనెల 27, 28,29 తేదీల్లో కడప లో మహానాడు జరగనుంది. సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయంతో దూకుడు మీద ఉన్న టిడిపి.. పార్టీ పండుగను ఘనంగా జరుపుకోవాలని భావిస్తోంది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో మహానాడు వేదికలు చాలా అయ్యాయి. కానీ తొలిసారిగా జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లాలో నిర్వహిస్తున్నారు. దీంతో మహానాడు పై చాలా రకాల అంచనాలు ఉన్నాయి. చంద్రబాబు 75వ వసంతంలోకి రావడంతో పార్టీ పగ్గాలు లోకేష్ కు అందించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.కూటమి ప్రభుత్వంతో పాటు టిడిపిలో నారా లోకేష్ నుప్రమోట్ చేయాలన్న డిమాండ్ ప్రధానంగా వినిపిస్తోంది. మొన్న ఆ మధ్యన లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని పార్టీ శ్రేణులు కోరాయి. దీనిపై జనసేన నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. రెండు పార్టీల మధ్య గందరగోళం నడిచింది. ఈ తరుణంలో ఇరు పార్టీల నాయకత్వాలు ప్రత్యేక ప్రకటనలు చేశాయి. ఇకనుంచి బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ శ్రేణులను ఆదేశించాయి. దీంతో డిప్యూటీ సీఎం అనే అంశము మరుగున పడింది. ఈ తరుణంలోనే లోకేష్ కు తెలుగుదేశం పార్టీలో పదోన్నతి కల్పించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది.ప్రస్తుతం చంద్రబాబు( జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారు. రాష్ట్రానికి అధ్యక్షుడిగా వేరే నేత కొనసాగుతున్నారు. అయితే ఇప్పుడు లోకేష్ కు పదోన్నతి కల్పిం చాలంటే పార్టీ జాతీయాధ్యక్షుడిగా ప్రకటించాల్సి ఉంటుంది. లేకుంటే వర్కింగ్ ప్రెసిడెంట్ హోదా కల్పిం చాల్సి ఉంటుంది. కానీ మెజారిటీ టిడిపి శ్రేణులు మాత్రం లోకేష్ కు ఏకంగా పార్టీ పగ్గాలు అప్పగించాలని కోరుతున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంటే.. పదోన్నతి కింద రాదని ఎక్కువమంది అభిప్రాయ పడుతున్నారు. అందుకే ఏకంగా అధ్యక్ష పదవి ఇచ్చి.. చంద్రబాబు గౌరవ అధ్యక్ష పదవిలో కొనసాగాలన్న సూచనలు వస్తున్నాయి. లోకేష్ ను ప్రమోట్ చెయ్యడానికి ఇదే మంచి సమయమని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.కడపలో మహానాడుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. వేదికగా నిలుస్తూ వస్తోంది మహానాడు. మూడు రోజుల పాటు పలు తీర్మానాలు చేయనున్నారు. మహానాడు వేదికగా చర్చించను న్నారు. అందులో భాగంగా లోకేష్ భవిష్యత్తు విషయంలో ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. లోకేష్ సైతం తనకు తాను ప్రూవ్ చేసుకున్నారు. ఓడిపోయిన చోటే అత్యధిక మెజారిటీతో గెలిచారు. కూటమి ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తున్నారు. అందుకే ముందుగా పార్టీలో పదోన్నతి కల్పిస్తే.. ప్రభుత్వంలో సైతం తన ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉంది. మహానాడు వేదికగా కీలక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# మాజీ ఎమ్మెల్యే భర్త, వైసీపీ నేత హత్య కేసు

### పదకొండు మందికి యావజ్జీవ కారాగారశిక్ష

కర్నూలు వైసీపీ నేత పత్తికొండ మాజీ ఇన్చార్జ్ చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కర్నూలు జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మొత్తం 16 మంది నిందితుల్లో 11 మంది నిందితులకు యావజ్జీవ శిక్ష విధించింది. ఐదుగురిని నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం.. గురువారం 11 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కర్నూలు జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలు వినిపించారు.మరోవైపు కర్నూలు జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల దివంగత నారాయణరెడ్డి భార్య పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని చెప్పారు. కోర్టు ఇచ్చిన ఈ సంచలన తీర్పుతోనైనా తనలాంటి మరో మహిళకు అన్యాయం జరగకూడదని భావిస్తున్నట్లు తెలిపారు..

## ఓల్డ్ బస్తీలో...మిస్ వరల్డ్ ప్రతినిధుల హెరిటేజ్ వాక్

### చార్మినార్, లాడ్ బజార్ లకు గ్లోబల్ ఎక్స్పోజర్

హైదరాబాద్ 08,హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ ఈవెంట్ తో చార్మినార్, లాడ్ బజార్ లకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కనుంది.మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చార్మినార్ , లాడ్ బజార్ లలో హైదరాబాద్ తో పాటు చార్మినార్ , లాడ్ బజార్ సాంస్కృతిక వైభవాన్ని,వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్ లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు.120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే.... ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్ ను తిలకిస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేశారు. చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్ గా ప్రమోట్ చేయనున్నారు.

లాడ్ బజార్ ప్రత్యేకతనిజాం పాలనలో వెలసినలాడ్ బజార్ కు 400 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. బాంగిల్స్ రాజధానిగా ఈ ప్రాంతం సుప్రసిద్ధం. రంగురంగుల పేర్లు, మణులు, జరీ పనితో కూడిన సాంప్రదాయిక గాజులు ఇక్కడి ప్రత్యేకత. ప్రతి పెళ్లి సీజన్లో ఇది జనాల ఆకర్షణకేంద్రం. ఇక్కడ నాణ్యమైన ముత్యాలు, నగలు సరసమైన ధరల్లో లభిస్తాయి.హస్తకళల హబ్ గా కూడా పేరుంది. చిత్రకళ, నకాశీ పని, ఇస్లామిక్ ఆర్ట్ వంటి సాంప్రదాయిక హస్తశిల్ప వస్తువులు ఇక్కడ లభిస్తాయి. ఇత్తార్ (సువాసనలు), ఖురాన్ ప్రతులు, సాంస్కృతిక వస్తువులతో ఇది ఇస్లామిక్ ఆర్ట్ కి ప్రతీకగా ఉంది.ఓల్డ్ సిటీ యొక్క ఇటుకల రోడ్లు, సజీవమైన దుకాణాలు, సాంస్కృతిక సువాసనలు ప్రతి ఒక్కరినీ ముగ్ధులను చేస్తాయి. చార్మినార్ ప్రత్యేకత 1591లో కుతుబ్ షాహీ రాజు ముహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించిన చార్మినార్, హైదరాబాద్ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాలుగు మినార్లతో కూడిన ఈ స్మారకం ఇండో–ఇస్లామిక్ డిజైన్ కు నిదర్శనం. ప్లేగు నివారణ తర్వాత నగర స్థాపనకు గుర్తుగా నిర్మించబడింది. 56 మీటర్ల ఎత్తు, 45 మీటర్ల వెడల్పుతో ఇది హైదరాబాద్ కు "హార్ట్" గా ఉంది.మినార్ల పై నుంచి పాత నగరం, మక్కా మసీదు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు కోసం ప్రతిపాదించబడింది.ఇది నిజాం కాలం నుంచి నేటి వరకు హైదరాబాద్ ఐకాన్ గా ఉంది

# ఆర్ఆర్ఆర్' సౌత్ అలైన్‌మెంట్ లో మార్పులు

హైదరాబాద్, మే 8, (న్యూస్ పల్స్)రీజినల్ రింగ్ రోడ్డు (దక్షిణ భాగం) నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అనంతరం? పలు మార్పులు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని అధికారులకు స్పష్టం చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకునే పనిలో ఉంది. తాజాగా ముఖ్యమంత్రి రెడ్డి?ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం నిర్మాణ పనులపై సమీక్షించారు. అధికారులకు కీలక సూచనలు చేశారు.తెలంగాణలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇతర రహదారుల నిర్మాణం, జంక్షన్లు, వాటి మధ్య అనుసంధానత ఉండాలని సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్ (దక్షిణ భాగం) కు సంబంధించిన అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అనంతరం?.. పలు మార్పులు సూచించారు.

ఆర్‌ఆర్‌ఆర్(సౌత్) పనులు – సీఎం కీలక సూచనలు:ఆర్‌ఆర్‌ఆర్ (దక్షిణ భాగం)కు సంబంధించిన అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం, జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు.అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు.శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.ఓఆర్‌ఆర్ నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్‌ఆర్‌ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలి. ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్‌ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. ఈ నూతన రహదారులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.తెలంగాణకు మరో మణిహారంగా రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు నిలవనుంది. ఆర్‌ఆర్‌ఆర్‌ను 348 కిలోమీటర్ల పొడవున రెండు భాగాలుగా (ఉత్తర, దక్షిణ) నిర్మించనున్నారు. దీనికి పది వేల ఎకరాల వరకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుంది.

ఇప్పటికే ఈ ప్రక్రియ కూడా షురూ అయింది.రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో భూసేకరణతో పాటు ఇతర ప్రాథమిక ప్రక్రియలు మొదలయ్యాయి. మొత్తం ఐదు ప్యాకేజీల్లో చేపడుతున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా దీన్ని నిర్మించనున్నారు. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు తోపాటు.. జాతీయ రహదారులు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ఇంటర్‌ఛేంజ్‌లతో పాటు టోల్‌ప్లాజాలు, రెస్ట్‌రూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు ఇప్పటికే పలువురు రైతులు భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్నారు. కొందరు బాధితులు ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

వీరితో అధికారులు చర్చలు జరుపుతోంది. నష్ట పరిహారం విషయంలో చర్చలు కొలిక్కి వస్తే? ఉత్తర భాగం పనులు పూర్తిస్థాయిలో సుగమం అవుతుందని స్పష్టం చేస్తున్నారు.హైదరాబాద్‌కు చుట్టూ 60 – 70 కిలోమీటర్ల అవతల తెలంగాణలోని పలు ప్రధాన జిల్లాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇక దక్షిణ భాగం 182 కిలోమీటర్ల మేర ఉంటుందనేది ప్రాథమిక అంచనా. ఇది సంగారెడ్డి నుంచి కంది,నవాబ్‌పేట, చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, ఆమన్‌గల్, మర్రిగూడ, సంస్థాన్ నారాయణపూర్ మీదుగా చౌటుప్పల్ వరకు పొడవు విస్తరించి ఉండనుంది. ఇక్కడ కూడా భూసేకరణ విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటిని అధిగమించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# నీళ్లు లేకుండా వరి

హైదరాబాద్, మే 8 వరి సాగులో హైదరాబాద్ శాస్త్రవేత్తలు అద్భుతం చేశారు. కరువును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే వంగడాలను సృష్టించారు. ధన్ 100 వరి రకం 30శాతం అధిక దిగుబడినిస్తుందని రాజేంద్రనగర్ ఐఐఆర్‌ఆర్ తెలిపింది. ఈ పూసా రైస్ డీఎస్‌టీ1 గా చెప్పుకునే వరివంగడం కరువు, చౌడును తట్టుకుని నిలబడుతుంది. అన్నింటికంటే ఇది 20 రోజులు ముందే చేతికొస్తుందని, ఇది రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వెల్లడించారు. ఈ మేరకు క్రిస్పర్?కాస్9 అనే జీనోమ్?ఎడిటింగ్ సాంకేతికతతో అభివృద్ధి చేసిన రెండు వరి వంగడాలను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు.

శ్రీచక్ర



## అత్యుత్తమ సేవలకు పురస్కారం

### రాష్ట్ర గవర్నర్ నుండి రెడ్ క్రాస్ అవార్డ్ అందుకున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, మే 08 (శ్రీచక్ర): రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కు పురస్కారం లభించింది. 2023 -24, 2024-25 సంవత్సరాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అత్యుత్తమ సేవలందించిన సందర్భంగా గురువారం విజయవాడ రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో గౌ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ స్టేట్ బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీ అబ్దుల్ నజీర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెడ్ క్రాస్ అవార్డ్ అందుకున్నారు..రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా లో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. గడిచిన ఏడాది కాలంగా రెడ్ క్రాస్ ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఆర్గాన్ డొనేషన్స్, మెడికల్ క్యాంపులు పల్స్ పోలియో, లెప్రసీ, ఎయిడ్స్ అవేర్నెస్ ర్యాలీల కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ను అభినందించారు.

## బయో మైనింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు,మే 08(శ్రీచక్ర): గార్గేయపురం డంప్‌యార్డులో ప్రారంభమైన బయో మైనింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. గురువారం డంప్‌యార్డంలో బయోమైనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బయో మైనింగ్ ద్వారా చెత్త శుద్ధి చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. డంప్ యార్డులో నిల్వ ఉన్న దాదాపు 65 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను రానున్న మూడు నెలల్లోపు బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా శుద్దీకరణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ట్రామెల్ యంత్రాన్ని వినియోగించుకొని చెత్తను నాలుగు పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేస్తారని, ప్లాస్టిక్, ఇనుము, గాజు వస్తువులు, రాళ్లురప్పలను వేర్వేరు చేయడం జరుగుతుందన్నారు. కాగా అంతకన్నా ముందు కమిషనర్ 'సెట్కూర్ కార్యాలయం' వద్దనున్న "అన్న క్యాంటీన్"ను పరిశీలించారు. మెనూ, టోకెన్ల సంఖ్య, శుభ్రత అంశాలపై ఆరా తీశారు. నిర్వహణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోరావాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. అలాగే కొత్త బస్టాండ్, గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటికి ఎల్లవేళల సహకారం అందిస్తాం..

### -టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి





మంత్రాలయం, మే 8, (శ్రీచక్ర) : ఆర్ డి టి సంస్థకు ఎల్లవేళలా సహాయ సహకా రాలు అందిస్తామని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ సరస్వతి, ఏరియల్ అధికారి కృష్ణయ్యలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ సరస్వతి మాట్లాడుతూ, ఆర్ డి టి సంస్థ ద్వారా మంత్రాలయం , నియోజకవర్గంలోని మూడు మండలాలలో 545 నూతన గృహాలు నిరుపేదలకు నిర్మించి ఇవ్వడం జరిగిందని ,అలాగే 21 కమ్యూనిటీ హాల్స్ , సూగురు , కోసిగి , జంపాపురం గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లను నిర్మించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సిఆర్ నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆర్డిటి సంస్థ ద్వారా 1685 మంది పేద పిల్లలకు విద్యను అందిస్తుందన్నారు. ఆర్డిటి సంస్థకు ఆర్థిక సహాయం అందించాలని ఆయనను వారు కోరారు. అనంతరం టిడిపి రాఘవేంద్ర రెడ్డికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ సమ్మిళితంగా విజన్ ప్లాన్ ను రూపొందించాలి:జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య

కర్నూలు, మే 08:- అభివృద్ధి, సంక్షేమ సమ్మిళితంగా విజన్ ప్లాన్ ను రూపొందించాలని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర ఏ 2047 లో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల విజన్ కార్యాచరణ ప్రణాళిక మరియు నియోజకవర్గాల వారిగా విజన్ కార్యాచరణ ప్రణాళికలపై వర్క్‌షాప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 లో భాగంగా స్టేక్ హోల్డర్ లతో జిల్లా నుండి మండల స్థాయి వరకు సమావేశాలు నిర్వహించి మండల స్థాయిలో ఇన్పుట్ లు తీసుకొని , ఇంటి ఇంటి సర్వే చేసి జిల్లాకి సంబంధించిన 2047 డాక్యుమెంటేషన్ సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు స్టేట్ విజన్ డాక్యుమెంట్ ను కూడా లాంచ్ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ ప్లాన్ కి అనుసంధానంగా రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర ఏ 2047 డాక్యుమెంటేషన్ ను తయారు చేసుకోవడం జరిగిందన్నారు. విజన్ ప్లాన్ ఉంటేనే అనుకున్న గమ్యాన్ని నిర్దేశించిన సమయానికి పూర్తి చేసేందుకు వీలవుతుందన్నారు.. సంవత్సరానికి 50 శాతం వృద్ధి సాధించే విధంగా ప్రైమరీ, సెకండరీ, టెర్రిటరీ సెక్టర్ లలో సామర్థ్యాన్ని అంచనా వేసుకొని మన జిల్లాలో ఉన్న రిసోర్స్ లను అంచనా వేసుకుని వేరు వేరు సెక్టార్ ల నుండి వచ్చే





కాంట్రిబ్యూషన్ ని పెంచే విధంగా యాక్షన్ ప్లాన్ చేసుకున్నామన్నారు. జిల్లా యాక్షన్ ప్లాన్ కి అనుసంధానంగా నియోజకవర్గ మండల స్థాయిలో కూడా మైక్రో లెవెల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు.. విజన్ ఆంధ్రలో ఉండే పది సూత్రాలుజీరోపవర్టీ,అగ్రికల్చర్ సెక్టార్,వాటర్‌సెక్యూరిటీ,స్కిల్ డెవలప్మెంట్, సోషల్ సెక్యూరిటీ ఆ విధంగాని అభివృద్ధి, సంక్షేమ సమ్మిళితంగా విజన్ ప్లాన్ ను రూపొందించాలన్నారు. సామాజిక భద్రతా పెన్షన్ల విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. ప్లానింగ్ డిపార్ట్మెంట్ అడ్వైజర్ సీతాపతి రావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ2047 లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళిక ఏ విధంగా రూపొందించుకోవాలనే విషయంపై ఈరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గ స్థాయిలో రూపొందించే ప్రణాళికకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతి జిల్లాలో ఉండే నియోజకవర్గ వారిగా వారు రూపొందించిన ప్రణాళికను ముఖ్యమంత్రి వర్యులు స్వయంగా చూస్తారన్నారు. నియోజకవర్గ ప్రణాళికను చాలా జాగ్రత్తగా రూపొందించాలని తెలిపారు.. యాక్షన్ ప్లాన్ ఏ విధంగా తయారు చేయాలనే విషయాన్ని పిపిటి ద్వారా హాజరైన సిబ్బందికి వివరించారు... కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో భరత్, నంద్యాల సిపిఓ వేణుగోపాల్, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు..

## నేరగాళ్ల ఎత్తుగడలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట ..... జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





నంద్యాల , మే 08 – ఆంధ్రప్రదేశ్ డిజిపి గారి ఆదేశాలమేరకు ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై శిక్షణ కార్యక్రమం నంద్యాల ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ పీజీ కళాశాల నందుగల ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు .జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి పోలీస్ అధికారులు స్టేషన్ రైటర్లు ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ నేరం చేసిన వ్యక్తి శిక్ష నుండి తప్పించుకోకుండా నేర స్థలంలో సాక్షాధారాల సేకరణ, వాటి భద్రత ప్రమాణాలు ఎలా పాటించాలి అనే విషయాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని తెలియజేశారు. కేసుల దర్యాప్తు విషయంలో తప్పుదోవ పట్టించేందుకు నేరస్తులు సాంకేతికంగా కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్న సందర్భంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అత్యాధునిక పరిజ్ఞానాన్ని ఈ శిక్షణా తరగతులు అందిపుచ్చుకోవాలని కొత్త విషయాలను నేర్చుకోవాలని అన్నారు . ఫోరెన్సిక్ సైన్స్ నందుగల అన్ని విభాగాలకు సంబంధించిన నిష్ణాతులైన వారితో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి , ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ , ఫోరెన్సిక్ సైన్స్ అసిస్టెంట్ లు డాక్టర్ ఎస్. అసిం భాష, డాక్టర్ ఎం. కృష్ణ కుమార్ రెడ్డి, జి శ్యాంప్రసాద్, కుమారస్వామి రెడ్డి లు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో కారు దగ్ధం



శ్రీశైలం మే 8 శ్రీశైలం మండలం సున్నిపెంట నీటిపారుదల శాఖ అతిథి గృహం వద్ద షార్ట్ సర్క్యూట్ తో ఏపీ ఎస్పీఎఫ్ ఆర్.ఐ.విస్టా కారు పూర్తిగా దగ్ధమైంది.సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా కారు బానెట్లో పొగరాడం అంతలోనే మంటలు రావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ అరేయ్ రాజేష్ ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇచ్చినప్పటికీ సరైన సమయంలో రాకపోవడంతో కారు పూర్తిగా తగలబడింది.స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పి ఎఫ్) ఆర్ ఐ రాజేష్ వివరణ మేరకు షార్ట్ సర్క్యూట్ తోనే కారు దగ్ధం అయినట్లు తెలిపారు. కళ్ళముందే నీటిపారుదల అతిథి గృహం వద్ద కారు మంటల్లో కాలిపోతున్నప్పటికీ సరియైన సమయానికి ఫైర్ ఇంజన్ రాకపోవడంతో పూర్తిగా తగలబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా 40 వేలమంది ప్రజలను నివసిస్తున్న సుండిపెంట గ్రామంలో అగ్నిమాపక కేంద్రం సుండిపెంటలో లేకపోవడం పలు విమర్శలను ఎదుర్కొంటున్నప్పటికీ సుండిపెంటలో ఉన్న అగ్నిమాపక కేంద్రం శ్రీశైలానికి తరలించడం హేయమైన చర్య అని ప్రజలు వాపోతున్నారు.

## శ్రీశైలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు దేవస్థానానికి విరాళాలు సమర్పణ

శ్రీశైలం మే 8 శ్రీశైలం దేవస్థానం పరిధిలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు గురువారం నాడు రూ. 6,06,500/-లు విలువ గల విరాళాలను దేవస్థానానికి అందజేశారు. ఈ మేరకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, శ్రీశైలంశాఖా మేనేజర్ శ్రీ భగవాన్ ఒక ఆటోను మరియు పారిశుద్ధ్య యంత్రసామగ్రిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుకు అందజేశారు. దేవస్థాన పారిశుద్ధ్య విభాగంలో వినియోగించుటకుగాను వీటిని అందజేసినట్లుగా బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. క్షేత్రపరిధిలో ఫాగింగు చేసేందుకుగాను రూ. 3.10 లక్షలు విలువ గల ఆపి ఎక్స్ట్రా క్లాసిక్ ఆటోను, క్యూకంపార్టుమెంట్ నందు భక్తులు వేచి వుండే గదులను శుభ్రపరిచేందుకు రూ. 1 లక్ష విలువగల స్క్రబ్బింగ్ అండ్ డ్రైయింగ్ మిషన్ను, చెత్తాచెదారాలను, వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ. 1.65 విలువగల లిట్టర్ పిక్కర్ మిషన్ను, మరియు పార్కింగ్ ప్రదేశాలనందలి మురుగునీటిని మరియు వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ. 31,500 విలువగల వ్యాక్యూమ్ క్లీనర్లను వీరు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు స్టేట్ బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంకువారు అందజేసిన సామాగ్రిని పారిశుద్ధ్యపనులకు వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో పర్యవేక్షకులు డి. రాధకృష్ణ, కె. అయ్యన్న, దేవస్థానం సిబ్బంది, ఎస్.బి.ఐ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ మఠంలో నిత్య పూజలకు విరామం..



మంత్రాలయం, మే 8,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఏకాదశి సందర్భంగా గురువారం నిత్య పూజలకు విరామం పలికారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో ముందుగా శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఏకాదశి సందర్భంగా రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్నికి నిర్మల్య అభిషేకం చేసి హారతి ఇచ్చారు. శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు పూజలు చేసి హారతి ఇచ్చారు. భక్తులు ముందు గా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి నిజ మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## యోగా ప్రాచీన భారత జీవనశైలి.



చిన్మయ మిషన్ కర్నూలు శాఖ ,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో వెంకరమణ కాలనీలో చిన్మయ ప్రభావలి లో యోగా పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు .ఈ సందర్భంగా చిన్మయ మిషన్ శిబిరాచార్యులు పూజ్య స్వామిని సుప్రమేనంద సరస్వతి మాట్లాడుతూ యోగా సాధన శరీరం మరియు మనసుల మధ్య సమతుల్యతను కలిగిస్తుందని రోజువారి యోగ సాధన వల్ల ఆరోగ్యంగా , శాంతియుతంగా జీవించవచ్చు అన్నారు .లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి మాజీ లయన్స్ జిల్లా ఎడిషన్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా సాధనవల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, విద్యార్థులందరూ యోగాను జీవిత భాగంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంకట శెట్టి, శ్రీరంగం వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

(విచక్షణ ప్రతినిధి ) ఆదేశాల మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెప్యాల గ్రామం లో పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు , మరియు ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, మరియు షీ టీం పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్ఐ సందీప్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంట వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు.

శ్రీచక్ర

శుక్రవారం 09 మే 2025

## హసన్ బాధలో డ్రైనేజీలపై కవర్ స్లాబ్ నిర్మాణ పనులు





రామచంద్రపురం,మే 8 ( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో పంచాయతీ 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు లక్ష రూపాయల విలువతో డ్రైనేజీలపై కవర్ స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టారు.ఈమేరకు గురువారం ఈసంర్బంగా సర్పంచ్ సతీష్ రావు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ పినిపే కృష్ణ వంశీ లు కవర్ స్లాబ్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామ స్వపరిపాలన, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న దేశ ప్రధాన మోడీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్లకు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ రావు కృతజ్ఞతలు తెలియజేసారు.

## జర్నలిస్టులపై చర్యలు అమానుషం



రామచంద్రపురం,మే 8 ( శ్రీచక్ర)ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ నిజాలను వెతికి తీస్తున్న జర్నలిస్టులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవటం అమానుషం అని ఏపీయుడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి, రామచంద్రపురం నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాటే భీమశంకరం, ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాద్యాక్షులు,బోడపాటి ప్రసాద్లు అన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి కి నోటీసులు ఇవ్వకుండా ఇంటిపై పోలీసులు దాడి చేయటాన్ని నియోజకవర్గ ప్రెస్ క్లబ్ జర్నలిస్టు సంఘాలనేతలు తీవ్రంగాఖండించారు.ఈమేరకుస్దానికఆర్డీవో కార్యాలయం లో ఆర్డీవో దేవరకొండ అఖిలకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఖండిస్తూ కొదిసేపు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పత్రికా పరంగా ఎదైనా తప్పు జరిగితే న్యాయపరంగా ఎదుర్కొనాలని, అంతేకాని ఎటువంటి సమాచారం, నోటీసులు ఇవ్వకుండా ఇలా జర్నలిస్టుల ఇళ్లపై దాడులు చేయటం తగదని వారు అన్నారు. నియోజకవర్గ ప్రెస్ క్లబ్ కార్యదర్శి నరాల రాధాకృష్ణ, జర్నలిస్టులు బాషా, కొప్పిశెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం

### రూ.93.79 లక్షలుతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన







రామచంద్రపురం,మే 8 (శ్రీచక్ర)కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజా సమస్యలు పరిష్కార దిశగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాస్ తండ్రి సత్యం పేర్కొన్నారు. ఈమేరకు గురువారం రామచంద్రపురం పట్టణంలో పలు వార్డుల అభివృద్ధి కోసం మంజూరైన అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి,సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ ఇంచార్జ కమిషనర్ శ్రీకాంత్, కూటమి నాయకులతో కలిసి పలు చోట్ల శంకుస్థాపనలు చేసారు. పట్టణంలో 20,17,18,11,4,1వ వార్డులో రూ.93.79 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, త్రాగునీరు కోసం మంజూరైన అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేశారు. దీంతో ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించారని ఆయా వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మొదట 20 వార్డులో సుమారు రూ.20 లక్షలుతో చేపట్టిన రెండు పనులను, అలాగే 11 వ వార్డులో రూ.32.48 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి సత్యం ప్రారంభించారు. అనంతరం 18 వ వార్డులో రూ.12.3 లక్షలుతో పైప్ లైన్ పనులను, అలాగే 4 వ వార్డులో రూ.9.7 లక్షలుతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే 1వ వార్డ్ లో రూ.10.10 లక్షలుతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరైన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేస్తుంది అన్నారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ లు సునీల్, శివ,ఆయా వార్డుల కౌన్సిలర్లు, కూటమి నాయకులు గరికపాటి సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, గౌరీ శంకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.






ఉండి మే 8 శ్రీ చక్ర.గురువారం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉండి మత్స్య పరిశోధన కేంద్రంలో ఆక్వా సాగులో సాంకేతిక అనుకరణలు, యాజమాన్యం పద్ధతులు అంశంపై రైతులకు జరుగుచున్న మూడు రోజులు శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతో అధిక ఉత్పత్తులు సాధించవచ్చునని అన్నారు. ఆక్వా సాగులో మంచి క్వాలిటీతో ఉత్పత్తిని పెంపొందించడానికి, రైతులు కొత్త టెక్నాలజీ పద్ధతులను తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆక్వా అంటేనే ముందుగా గుర్తుకు వచ్చేది పశ్చిమ గోదావరి జిల్లా అన్నారు. ఇక్కడ జరిగే సాగు విధానాలను తెలుసుకోవటానికి అనేక ప్రాంతాల నుండి రైతులు రావడం జరుగుతుందని అన్నారు. ఆక్వా రైతులు నూతన సాంకేతిక యంత్రాలను ఉపయోగించి ఉత్పత్తులను పెంచుకోవాలని సూచించారు. ఆక్వా సాగులో మెలుకులను పాటించి సాగు చేయాలని సూచించారు. జిల్లాలో 1.33 లక్షల ఎకరాలకు గాను రిజిస్ట్రేషన్ చేసుకున్నవి 49 వేల ఎకరాలు మాత్రమే అని తెలిపారు. ఆక్వా సాగులో టెక్నాలజీ పెంపొందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు మరింత కొత్త పద్ధతులను తెలుసుకు నేందుకు నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ హైదరాబాద్ వారితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ద్వారా రైతులు అవగాహన చేసుకుని క్వాలిటీ తో ఉత్పత్తులను పెంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. అనంతరం ఆక్వా రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగలింగాచారి,డైరెక్టర్ ఫిషరీస్ అభిషేక్ (బీహార్) ఫిషరీస్ యూనివర్సిటీ ఓ ఎస్ డి డాక్టర్ సుగుణ, ఎం పేడ ఫీల్డ్ ఆఫీసర్ దుర్గారావు, డాక్టర్ చంద్రశేఖర్, చంద్రశేఖర రావు, శ్రీనివాసరావు,పని ప్రకాష్, ఎఫ్ డి వో లు, విలేజి ఫిషరీస్ అసిస్టెంట్లు, ఆక్వా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తల సేమియా సేవలను జిల్లాలోని బాధితులు సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్, ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షురాలు చదలవాడ నాగరాణి





భీమవరంమే 8(శ్రీచక్ర. )గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు ప్రపంచ తల సేమియా దినోత్సవం సందర్భంగా ఐ.ఆర్.సి.ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాయలం బ్లడ్ బ్యాంక్ కేంద్రం నందు ఏర్పాటుచేసిన ఆరు పడకల తలసేమియా డే కేర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిపాల్గొన్నారు. తొలుత ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంరక్తదానంచేసినయుఎన్ఓ ఫీడ్స్ కంపెనీ సిబ్బందికి సర్టిఫికెట్లను అందజేశారు. త సేమియా సెంటర్ సేవలకు ఒక్కొక్క లక్ష చొప్పున విరాళం అందించిన దాతలు తిరుపతి రాజు, కె.రాధాకృష్ణ మూర్తి లను జిల్లా కలెక్టర్ సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో తల సేమియా సేవలను విస్తృతం చేయాలనిఅన్నారు. జిల్లాలో సుమారు 35 నుండి 40 మంది వరకు తల సేమియా పిల్లలు ఉన్నారని, వారికి వారానికి రెండు రోజులుచొప్పునమంగళ,శుక్రవారాలలోఉచితసేవలను అందజేయ డానికి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.మౌనిక ముందుకు రావడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. వీరు ఇంతకుముందు ఢిల్లీలోనిగంగారంహాస్పిటల్లోకూడా వైద్యసేవలు అందించడం జరిగిందని తెలిపారు.రెడ్ క్రాస్యూత్,రెడ్ క్రాస్ జూనియర్ లను ప్రారంభించి జిల్లాలో రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలనుచేసేందుకుచర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు బాగా కొనసాగుతున్నాయని, ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని రెడ్ క్రాస్ ప్రతినిధులను, సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ ఎం ఎస్ వి శివ రామభద్రిరాజు, వైస్ చైర్మన్ కె.కనకరాజు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, యు ఎన్ ఓ ఫీడ్స్ అధినేత కే.రాధాకృష్ణ మూర్తి,ఐ ఆర్ సి ఎస్ సెక్రటరీ జిఎంకే కృష్ణారావు, సీనియర్ కోఆర్డినేటర్ ఎస్ మల్లేశ్వరరావు, మెడికల్ అధికారులు డాక్టర్ ఎన్ రామరాజు, డాక్టర్ శివ, డాక్టర్ కాంతేటి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ..

# రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను అందుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం మే 8( శ్రీచక్ర )విపత్కర పరిస్థితుల్లో నిస్వార్ధమైన మానవతా సేవలను అందించడానికి ప్రతి ఒక్కరు ముందుండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలలో భాగంగా విజయవాడ రాజ్ భవన్లో నిర్వహించిన వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఐ.ఆర్.సి.ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డును, గోల్డ్ మెడల్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వీకరించడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఏర్పడిన వరదల సమయంలో అత్యుత్తమ సేవలను అందించినందుకు గుర్తింపుగా 2024-25 సంవత్సరానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపిక కాబడి గౌరవ గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం నాకు చాలా గర్వకారణంగా ఉందని, ఇందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రెడ్ క్రాస్ కష్టకాలంలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరికీ తెలిసిందేనన్నారు. రెడ్ క్రాస్ మార్గనిర్దేశం చేయడానికి కొన్ని ముఖ్యమైన నియమాలను పాటిస్తూ, ఎల్లప్పుడూ అందరితో దయగా ఉండటం, స్వతంత్రంగా ఉండటం, స్వేచ్ఛగా తమ సమయాన్ని అందించే స్వచ్ఛంద సేవకులపై ఆధారపడటం, ఒక పెద్ద బృందంగా కలిసి పనిచేయడం, ప్రతిచోటా ప్రజలకు సహాయం చేయడానికి అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. నాకు రెడ్ క్రాస్ సేవలు చాలా ఇష్టమని, క్లిష్ట పరిస్థితుల్లో వారి సేవలు వెలకట్టలేనివన్నారు. ఎనిమిది నెలల క్రితం వరదల సమయంలో నా సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేయడం జరిగిందని, వరదలకు కొన్ని రోజుల ముందే నేను విధుల్లో చేరడం అది నిజంగా నాకు సవాలుతో కూడుకున్నదని గుర్తు చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడి వాస్తవ పరిస్థితులను ముందుగా తెలుసుకోవాలనుకోవడంతో ఆ పరిస్థితిని సవాలును స్వీకరించి, వివిధ మార్గాల ద్వారా మారుమూల ప్రాంతాలకు కూడా చేరుకోవడం జరిగిందన్నారు. అక్కడ పరిస్థితులు హృదయ విదారకంగా ఉన్నాయని, ప్రజల తక్షణ అవసరాలు ఎక్కువ స్థాయిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం, రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక స్వచ్ఛంద సేవకులు, చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరి సమన్వయంతో చేసిన ప్రయత్నంతో విస్తృత చర్యలు చేపట్టి పరిస్థితులను చక్కదిద్దడం జరిగిందన్నారు. ఆనాడు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఈరోజు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే విజయవాడ వరద సహాయం కోసం నా పిలుపుకు ప్రతిస్పందిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా దాతలు, విద్యార్థులు, పౌరులు వరద బాధితులకు సహాయం చేయడానికి ఉదారంగా విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. నేను ముఖ్యమంత్రికి అందజేసిన భారీ చెక్కు పశ్చిమగోదావరి జిల్లా ప్రజల దాతృత్వం మరియు సంఘీభావానికి నిదర్శనం అన్నారు. ఈ అవార్డు నా ఒక్కరిది కాదని, వరదల వల్ల ప్రభావితమైన వారికి సహాయం చేయడానికి, చిన్నా పెద్దా, పెద్దా చేసిన ప్రతి ఒక్కరికీ నేను ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది వారి కృషికి, కరుణకు, అచంచల స్ఫూర్తికి గుర్తింపు అన్నారు. తన దార్శనిక నాయకత్వం మరియు అపార అనుభవంతో జిల్లా పరిపాలనను మార్గనిర్దేశం చేయడంలో గొప్ప అండగా నిలుస్తున్న గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ గొప్ప గౌరవాన్ని నాకు అందించినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను, ఇలాంటి గుర్తింపు శక్తివంతమైన ప్రోత్సాహంగా పనిచేస్తుందని మరియు మానవతా సేవ యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేస్తుందన్నారు. ఈ అవార్డును ప్రదానం చేసినందుకు మరియు మీ నిరంతర మద్దతు మరియు నాయకత్వానికి గౌరవనీయులైన గవర్నర్కు కూడా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డు ప్రాతినిధ్యం వహిస్తున్న విలువలను నిలబెట్టుకుంటూ, నేను సేవ చేసే అదృష్టం ఉన్న వ్యక్తుల జీవితాలపై సానుకూల మరియు శాశ్వత ప్రభావాన్ని చూపడానికి కృషి చేస్తూ అవిశ్రాంతంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

# అమ్మో.. చిరుత



కర్నూలు, మే 8, నంద్యాల జిల్లాలోని నల్లమల్ల ఫారెస్ట్ సమీపంలోని ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పశువులపై పెద్ద పులులు, చిరుతల దాడులతో రైతులు విలవిలలాడుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఆవులు మృత్యువాత పడడంతో.. పొలాల వద్ద పశువులు ఉన్న రైతులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఎప్పుడు ఎటువైపు నుంచి క్రూరమృగం వచ్చి దాడి చేస్తుందోననే భయంలో బతుకుతున్నారు. వెలుగోడు పట్టణ శివారులోని ప్రజలు వరుస పెద్దపులి దాడులతో బెంబేలెత్తుతున్నారు. తెల్లవారుజామున ఓ ఆవుల మందపై దాడి చేసిన పెద్దపులి లేగదూడను చంపగా..మంగళవారం తెల్లవారుజామున మద్రాస్ కాల్వ సమీపంలో ఆవుల మందపై దాడి చేసి అదే రైతుకు చెందిన మరో దూడను చంపితింది.వరుసగా రెండు రోజులు సేవానాయక్ అనే ఒకే రైతుకు చెందిన ఆవుల మందపై పెద్ద పులి దాడి చేయడం స్థానిక రైతులను కలవరపెడుతోంది. అయితే తన పొలం వద్ద కట్టేసిన పశువులపై సోమవారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసింది. ఈ పులి దాడిలో ఒక ఆవు చనిపోయింది. అయితే ఆ ప్రాంతాంలో పెద్దపులి సంచరిస్తోందని గ్రహించిన రైతులు తమ పశువులను మరో ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ వేరే రైతు పొలంలో వాటినికి కట్టేశారు. అయితే ప్లేస్ మారుస్తే పులి రాదనుకున్నారు. కానీ మంగళవారం తెల్లవారుజామున అక్కడికి కూడా వచ్చిన పులి అదే రైతుకు చెందిన ఆవుల మందపై దాడి చేసి మరో లేగదూడను చంపేసింది. పులిని చూసి రైతులు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి పారిపోయింది. అయితే పులి దాడి చేస్తున్న సమయంలో చూసిన రైతులు దాన్ని తమ సెల్‌ఫోన్లలో రికార్డ్ చేశారు.ఇదే విషయంపై స్థానిక రైతులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పులుల, చిరుతల భారీ నుంచి తమను రక్షించాలని వేడుకుంటున్నారు. ఇక చిరుత, పెద్దపులి సంచారంతో అప్రమత్తమైన అధికారులు, స్థానిక రైతులు ఎవరూ ఒంటరిగా బయటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఉండకూడదని.. గుంపులుగానే ప్రజలు భయటకెళ్లాలని సూచించారు.

# జూన్ నుంచి కొత్త రేషన్ కార్డులు



విజయవాడ, మే 8 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తకార్డులు, ఉన్న కార్డుల్లో మార్పులు చేర్పులపై కదలిక మొదలైంది. నూతన రైస్ కార్డుల జారీ, మార్పులు చేర్పులకు సంబందించి మొత్తం ఆరు రకాల సేవలు బుధవారం నుంచి ప్రారంభం అవుతాయి. ఈ మేరకు రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన జారీ చేశారు.కొత్త రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం, కార్డులను సరెండర్ చేయడం ఇలా ఆరు రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. వారం రోజుల తుదుపరి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డుల జారీకి సన్నాహలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల వల్ల నూతన కార్డుల జారీని నిలిపేశారని చెప్పారు. ఆ తర్వాత ఈకేవైసీ తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల కారణంగా కొత్త కార్డుల జారీ ఆలస్యమైందన్నారు. ఇప్పటి వరకు 94.4 శాతం మేర ఈకేవైసీ ప్రక్రియ పూర్తైంది. అందుకే నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించామన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు, 80 సంవత్సరాలు పైబడిన వారికి ఈకేవైసీ చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించామని వివరించారు. దీని వల్ల దాదాపు 6,45,765 మంది దూరంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా ఇప్పటికే 3,94,08,070 మంది తమ రైస్ కార్డులో మార్పులు చేర్పుల కోసం నమోదు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్‌తో స్మార్టు రైస్ కార్డులు జారీ చేస్తారు. ఆ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలన్నీ ఉంటాయి. ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపిస్తాయి. డేటా బేస్‌కి ఈ కార్డును లింక్ చేయడం వల్ల సిస్టమ్‌లో ఆటోమేటిక్‌గా అప్డేట్ అవుతుంది.

# జగన్ వ్యక్తిగత కార్యదర్శి

## సాక్షి ఎడిటర్ నివాసాల్లో సిట్ సోదాలు

విజయవాడ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్సనల్ సెక్రెటరీ నాగేశ్వర రెడ్డి, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో సిట్ సోదాలు జరిపింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి 11.30 వరకు జరిగిన సోదాలు చేసింది. మరో?వైపు. లిక్కర్ స్కాం కేసు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పల కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది.బుధవారం నాడు లిక్కర్ స్కాం కేసులో ధనుంజయ్ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి గోవిందప్ప ల బెయిల్ పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసింది. బెయిల్ డిస్మిస్ చేయడంతో పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

# నియోజకవర్గాల్లో నేతలను నిలబెట్టుకోవడం ఎలా..



విజయవాడ, మే 8, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు క్యాడర్ ను రక్షించుకోవడం కంటే లీడర్లను కాపాడుకోవడం పెద్ద టాస్క్ గా మారింది. గత ప్రభుత్వ హయాంలో తాను అనుసరించిన పద్ధతులు ఇప్పుడు తనకే బెడిసి కొడతాయని ఊహించలేదు. వైసీపీ అధికారంలో ఉండగా కన్నూమిన్నూ కానరాకుండా అక్రమ కేసులు బనాయించారు. కోడెల శివప్రసాద్ మరణం నుంచి అన్ని రకాలుగా జగన్ పార్టీ నేతలను ఇబ్బంది పెట్టారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమతో పాటు చంద్రబాబు నాయుడును కూడా అరెస్ట్ చేసి జైలులో పడేశారు. అప్పట్లో ఆ కాసేపు ఆనందం అనుభవించినా దాని ఫలితం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పష్టంగా తెలుస్తుండటంతో కొంత ఇబ్బంది పడుతున్నారు. కీలక నేతలందరిపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు. పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్, జోగి రమేష్ లు అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. ఇంకా లైన్ లో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు క్యూలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి తో పాటు ఆర్కే రోజా, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఇలా వరసగా నేతలపై కేసులు నమోదవుతున్నాయి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిలు అయితే పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారు. మద్యం కేసులో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మెడపై కత్తి వేలాడుతుంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ ఆక్రమణ కేసులు నమోదువుతున్నాయి. పేర్ని నానిపై కేసు నమోదయినా ఆయన జైలుకు వెళ్లకుండా ముందస్తు బెయిల్ తెచ్చుకు?నారు. ఈ నేపథ్యంలో మిగిలిన నేతలు చాలా వరకూ మౌనంగానే ఉంటున్నారు. మరో నాలుగేళ్లు కూటమి ప్రభుత్వం కేసులను తట్టుకోవడం కష్టమని భావించి నియోజకవర్గాలకు దూరంగానే ఉంటున్నారు. వీరంతా హైదరాబాద్ లోనే ఎక్కువగా మకాం పెట్టారు. కొందరు బెంగళూరుకు వెళ్లి తమ వ్యాపారాలు చూసుకుంటున్నారు. ఇక సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతలపై కూడా భూకబ్జాల ఆరోపణలు రావడంతో ఎప్పుడైనా అదుపులోకి తీసుకునే అవకాశముందంటున్నారు. అయితే కొన్ని కేసుల్లో సజ్జల ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఇంకా గత వైసీపీ ప్రభుత్వంలో రెచ్చిపోయిన వారిని ఎవరినీ వదలకుండా కేసులు పెడుతుండటంతో ఆ ప్రభావం మామూలు నేతలపై కూడా పడింది. . ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నా నేతలు అందుబాటులో ఉండటం లేదు. క్యాడర్ కు సరైన డైరెక్షన్ చేసేవారు కూడా నియోజకవర్గంలో కరువయ్యారు. దీంతో వైసీపీ కీలకమైన నియోజకవర్గాల్లోనూ బలహీనంగా మారింది. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు నష్టపోయినా వారిని ఓదార్చేందుకు ఒకరిద్దరు నేతలు మినహా ఎవరూ పెద్దగా రియాక్ట్ కాకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వైసీపీ మరింతగా వీక్ అవుతుంది. ఈ పరిస్థితుల్లో తాను బయటకు వస్తే తప్ప నేతలు సెట్ అయ్యే పరిస్థితి లేదు. కానీ తాను జిల్లాల పర్యటన చేసేందుకు ఇంకా జగన్ సమయం తీసుకుంటున్నారు. దీంతో నేతలను దారిలో పెట్టడం జగన్ కు పెద్ద టాస్క్ గా మారింది. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

# ఉపాధి హామీపై తెలుగు రాష్ట్రాలు కీలక నిర్ణయాలు

విజయవాడ, మే 8 ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం శ్రామికుల పరిహారం, సిబ్బంది వేతనాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ఏపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులు పనిప్రదేశాల్లో చనిపోతే వారికి చెల్లించే ఎక్స్‌గ్రేషియాను రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచింది. ఈ మేరకు ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీచేసింది.పని ప్రదేశాల్లో గాయపడి శాశ్వత వైకల్యం చెందితే పరిహారాన్ని రూ.1 లక్షకు పెంచారు. గాయపడటం ద్వారా పూర్తిగా మంచానపడితే రూ.2 లక్షల పరిహారం అందిస్తారు. పని ప్రదేశాల్లో 'ఆరేళ్ల లోపు పిల్లలు గాయపడి వికలాంగులైతే పరిహారం రూ. లక్షకు పెంచుతూ సవరణ జీవో జారీ చేశారు.తెలంగాణలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి పెండింగ్ లో ఉన్న వేతనాలపై ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాలుగు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలతో సహా మొత్తం 3,200 మందికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు రూ.62 కోట్లు విడుదల చేసింది. ఈ నిధుల ద్వారా పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలను చెల్లించనున్నారు.నాలుగు నెలలకు ఇబ్బందులు పడుతున్న సిబ్బందికి వేతనాలు చెల్లింపు ఊరటనిచ్చింది. ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేయాలంటే సిబ్బందికి సకాలంలో వేతనాల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని గత కొద్ది రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది నిరసనకు దిగారు. దీనిపై స్పందించిన తెలంగాణ సర్కార్ ఇవాళ నాలుగు నెలల పెండింగ్ బకాయిలను విడుదల చేసింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలోనే విజిలెన్స్ కమిటీలు ఉన్నాయి. తొలిసారి గ్రామస్థాయిలో ఈ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవల కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు ఉత్తర్వులు జారీచేశారుఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ నివేదికలపై సమీక్ష జరిపి అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఉపాధి పనుల్లో పలుచోట్ల నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ఈ ఆర్థిక సంవత్సరం పనిదినాల సంఖ్యను 6.5 కోట్లకు తగ్గించింది. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు గ్రామస్థాయి నిఘా కమిటీల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఒక్కో గ్రామస్థాయి కమిటీలో 5గురు చొప్పున ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు. పొరుగు గ్రామాల్లోని వారినే ఈ కమిటీలో సభ్యులుగా నియమిస్తారు. ఈ కమిటీలు వారానికి ఒకసారి ఉపాధి హామీ పనులను పరిశీలించి, పనుల మంజూరు, కూలీల హాజరు, చెల్లింపులపై ఆరా తీస్తారు. ఈ వివరాలను మండల పరిషత్ అధికారులకు పంపిస్తారు. మండల అధికారులు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతారు. అవకతవకలు జరిగితే కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు.

# మే 20నుంచి మున్సిపల్ ఉద్యోగుల సమ్మె



తిరుపతి, మే 8, (న్యూస్ పల్స్) ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు నోటీసులు ఇచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు సహా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు మంగళవారం పురపాలక శాఖ అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మరోవైపు గతేడాది కూడా ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రులతో జరిపిన చర్చలు సఫలం కావటంతో అప్పట్లో సమ్మె విరమించారు .ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20వ తేదీ నుంచి ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. ఇప్పటికే అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మంగళవారం మున్సిపల్ శాఖ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ గౌడ్‌కు మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు సమ్మె నోటీసులు ఇచ్చారు. కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచడంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు ప్రకటించారు.మరోవైపు 2024లోనూ ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. సమాన పనికి సమాన వేతనం సహా పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ అప్పట్లో సమ్మె బాట పట్టారు. అనంతరం ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావటంతో సమ్మె విరమించారు. కార్మికుల కొన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు అప్పటి వైసీపీ సర్కారు అంగీకరించింది. రూ.15వేల జీతంతో పాటుగా హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు కలిపి 21 వేలు ఇచ్చేందుకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది.అలాగే జీతం పెంపుదల సమయంలో కనీస వేతనాన్ని 21 వేలుగా పరిగణిస్తామని హామీ ఇచ్చింది. ఇక సమ్మెకాలంలో జీతం, కేసుల ఉపసంహరణకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది. అలాగే మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తూ చనిపోతే అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు పెంచుతామని హామీ ఇస్తారు. దీంతో అప్పట్లో మున్సిపల్ కార్మికులు సమ్మెను విరమించుకున్నారు.అయితే తాజాగా మరోసారి మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వటం ప్రాధాన్యం సంతరించుకుంది. కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్‌తో పాటుగా పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం నోటీసులు ఇచ్చింది. మరోవైపు మున్సిపల్ కార్మికులతో చర్చలు జరిపే ఆలోచనలో పురపాలక శాఖ అధికారులు ఉన్నారు. సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు

# విజయవాడలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్

విజయవాడ, మే 8, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారిపై డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించిన డీపీఆర్ కోసం సలహా సంస్థల నుంచి దరఖాస్తులు కోరింది. గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుందని భావిస్తున్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి మరో ముందడుగు వేసింది. చెన్నై–కోల్‌కతా నేషనల్ హైవే 16పై రద్దీగా ఉండే ప్రాంతంలో.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు సంబంధించి డీపీఆర్ తయారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సలహా సంస్థల నుంచి కోరింది. నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనుంది. ఈ నెల 14 వరకు బిడ్లు దాఖలు చేయడానికి గడువు ఇచ్చారు.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లు తెరుస్తారు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి కూడా టెండర్ పిలిచారు.విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో 38.40 కి.మీ మేర మెట్రో రైలు మార్గాన్ని నిర్మించనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం ఆమోదం కోసం పంపించారు. మొదటి కారిడార్ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు, రెండవ కారిడార్ పెనమలూరు నుండి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. ఈ మేరకు విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి జాతీయ రహదారుల సంస్థ మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించాలని ఆలోచన చేస్తోంది. ఇదే మార్గంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు మెట్రో రైలు కూడా వెళ్లనుంది. అయితే దీని కోసం రెండు వేర్వేరు బ్రిడ్జిలు నిర్మిస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని.. ఉమ్మడిగా 4.7 కి.మీ పొడవునా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. అప్పుడు పైన మెట్రో రైలుకు, కింద వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఉండవు అంటున్నారు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి అయ్యే ఖర్చునులు భరిస్తాయి. ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ డీపీఆర్ తయారీ కోసం బిడ్లను ఆహ్వానించారు.. ఈమేరకు ఎంపికైన సలహా సంస్థ డీపీఆర్ తయారు చేస్తుంది. ఓఖఓఖీఅఒ కార్యకలాపాల కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి టెండర్ పిలిచారు. ఎంపికైన సలహా సంస్థ నాలుగేళ్ల పాటు సేవలు అందిస్తుంది.. దీని కోసం రూ.205 కోట్లతో బిడ్లు పిలిచారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంది.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లను తెరుస్తారు.. ప్రీబిడ్ సమావేశాన్ని 12న నిర్వహిస్తారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేసింది. ఇటు విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు పనుల్ని కూడా వేగవంతం చేశారు.. ఈ మేరకు బిడ్ల వరకు ముందడుగు పడింది.

# రూ.5 లక్షలు కట్టాలని కే ఏ పాల్ కు హైకోర్టు సూచన

విజయవాడ పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు విషయంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన పిల్ ను హైకోర్టు విచారించింది. ఆ కేసును సిబిఐ తో విచారణ జరిపించాలని పిల్ లో పాల్ కోరారు. ఆ వ్యాజ్యాన్ని ఆయన సదుద్దేశంతోనే దాఖలు చేశారన్న రుజువు కోసం కోర్టు రిజిస్ట్రీ వద్ద రూ. 5లక్షలు కట్టాలని సూచించింది. ఆ సొమ్ము చెల్లించిన తర్వాతే విచారణ ప్రారంభిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

# మంత్రాలయంలో తప్పిన పెను ప్రమాదం

## కూలిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్..

మంత్రాలయంమంత్రాలయంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కూలిపోయింది. అదృష్టవశాత్తు జనం ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. 40 వేల లీటర్ల సామర్థ్యం తో ఓవర్ హెడ్ ట్యాంక్ ను నిర్మించారు. ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ట్యాంక్ నాణ్యత ప్రమాణాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## వరుణ్ చక్రవర్తికి బీసీసీఐ షాక్.. తప్పు చేయాలంటే భయపడేలా..



కోల్‌కతా నైట్ రైడర్స్‌కు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ప్లేఆఫ్స్ చేరాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతుల్లో 2 వికెట్ల తేడాతో క్లోజ్ ఫైట్‌లో ఓడిపోయింది కేకేఆర్. దీంతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇకపై ఆడాల్సిన 2 మ్యాచుల్లోనూ నెగ్గినా ప్లేఆఫ్స్ చేరాలంటే ఇతర జట్ల గెలుపోటముల మీద ఆధారపడక తప్పదు. ఇలాంటి సిచ్యువేషన్‌లో రహానె సేనకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ టీమ్ ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి బిగ్ షాక్ ఇచ్చింది భారత క్రికెట్ బోర్డు. అతడికి 25 శాతం ఫైన్ వేసింది. అసలు వరుణ్ చేసిన తప్పేంటి.. అనేది ఇప్పుడు చూద్దాం..లెవల్ 1 నేరం కింద ఆర్టికల్ 2.5 కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించాడనే కారణంతో వరుణ్ చక్రవర్తిపై 25 శాతం జరిమానా విధించింది బీసీసీఐ. అలాగే అతడికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా వేసింది. చెన్నైతో మ్యాచ్‌లో డెవాల్డ్ బ్రెవిస్‌ను ఔట్ చేశాడు వరుణ్. 25 బంతుల్లో 52 పరుగుల విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన బ్రెవిస్ జోరును చూసి కేకేఆర్ భయపడసాగింది. ఈ తరుణంలో అతడ్ని ఔట్ చేసిన వరుణ్.. క్రీజును వదిలేసి వెళ్లిపొమ్మంటూ చేతితో సంజ్ఞ చేశాడు. దీంతో ఫైన్ విధించారు. అయితే మ్యాచ్ రిఫరీ ఎదుట వరుణ్ తన నేరాన్ని ఒప్పుకున్నాడని ఐపీఎల్ ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, బ్యాటర్ ఔట్ అయినప్పుడు అతడి వైపు ఏ ప్లేయర్ అయినా ఉపయోగించే భాష లేదా సంజ్ఞలకు సంబంధించినదే ఆర్టికల్ 2.5. జెంటిల్మన్ గేమ్‌లో ఇలాంటి వాటికి చోటు లేదని.. అసభ్యకర, ఓవర్ అగ్రెసివ్ సెలబ్రేషన్స్‌కు అడ్డుకట్ట వేయాల్సిందేనని కొందరు నెటిజన్స్ అంటున్నారు. బీసీసీఐ నిర్ణయం భేష్ అని.. తప్పు చేయాలంటే భయపడేలా ఫైన్ వేయడం, డీమెరిట్ పాయింట్‌తో మందలించడం కరెక్ట్ అని కామెంట్స్ చేస్తున్నారు.

## చెన్నై చేతుల్లో ఓడినా ఇంకా ప్లేఆఫ్స్ చాన్స్.. కేకేఆర్ కొట్టేస్తుందా..




ప్లేఆఫ్స్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతుల్లో ఓడింది కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ ఇరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా బుధవారం జరిగిన పోరులో 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది సీఎస్‌కే. ఆఖరి ఓవర్ వరకు నువ్వా నేనా అంటూ సాగిన సమరంలో కొద్దిలో గెలుపును మిస్ చేసుకుంది రహానె సేన. దీంతో 12 మ్యాచుల్లో 11 పాయింట్లతో 6వ స్థానంలో నిలిచింది కేకేఆర్. అయినా ఆ టీమ్‌కు ప్లేఆఫ్స్ అవకాశాలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. ప్లేఆఫ్స్ చేరాలంటే ఆ టీమ్ ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం..కేకేఆర్ ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉంది. ఇప్పటికే ఇంటిదారి పట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మే 10వ తేదీన తలపడనుంది కోల్‌కతా. అయితే హైదరాబాద్‌లో వాన కురిసే చాన్స్ ఉండటంతో మ్యాచ్ జరుగుతుందా.. లేదా.. అనే డౌట్స్ వస్తున్నాయి. ఒకవేళ ఆరెంజ్ ఆర్మీతో మ్యాచ్‌లో ఓడినా.. లేదా ఆ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినా రహానె సేన ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించినట్లే. ఒకవేళ ఆ పోరులో నెగ్గినా.. మే 17వ తేదీన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లోనూ గెలవాల్సి ఉంటుంది. రెండింట్లో విజయం సాధించినా ప్లేఆఫ్స్ చేరుతుందనే గ్యారెంటీ లేదు. ఇతర జట్ల ఫలితాలపై డిపెండ్ అవ్వాల్సి ఉంటుంది. సో, కేకేఆర్ సొంత కష్టాన్ని నమ్ముకోవడంతో పాటు లక్ మీదా ఆధారపడక తప్పదు.

## కోహ్లీ వైఫ్‌తో స్టార్ సింగర్.. ఇక నీ పని ఫినిష్

టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఐపీఎల్‌లో ఆడుతూ బిజీగా ఉన్నాడు. ఆర్సీబీకి ఫస్ట్ ట్రోఫీ అందించాలనే కసితో ఉన్న కింగ్.. క్యాష్ రిచ్ లీగ్ తాజా సీజన్‌లో పట్టుదలతో ఆడుతున్నాడు. ఈ తరుణంలో ఊహించని వివాదంలో కింగ్ పేరు వినిపిస్తోంది. విరాట్‌తో పాటు అతడి సతీమణి అనుష్క శర్మ పేరు కూడా ఈ కాంట్రవర్సీలో నానుతోంది. వీళ్లిద్దరితో పాటు స్టార్ సింగర్ రాహుల్ వైద్య కూడా ఈ వివాదంలో కీలకంగా ఉన్నాడు. అసలు ఏంటీ కాంట్రవర్సీ.. రాహుల్‌తో కోహ్లీ-అనుష్కకు ఉన్న లింక్ ఏంటి.. ఈ వివాదంలో తప్పెవరిది.. అనేది ఇప్పుడు చూద్దాం..అవనీత్ కౌర్ అనే నటి ఫ్యాన్ పేజ్ పోస్ట్‌కు ఇటీవల లైక్ కొట్టాడు కోహ్లీ. అయితే కొద్దిసేపటికే లైక్‌ను తొలగించాడు. ఇది సరిగ్గా అనుష్క శర్మ బర్త్‌డే నాడు జరిగింది. దీంతో నెట్టింట దీనిపై



డిస్కషన్స్ ఊపందుకున్నాయి. కోహ్లీ లైక్ కొట్టి మళ్లీ ఎందుకు తీసేసినట్లు అనే చర్చలు జరిగాయి. కొందరు దీన్ని సాంకేతిక లోపంగా భావించగా.. ఇంకొందరు అనుష్కను అనవసరంగా ఇందులోకి లాగారు. ఆమెను ట్యాగ్ చేస్తూ రూమర్స్ పుట్టించారు. దీనిపై ఇన్‌స్టాలో కోహ్లీ క్లారిటీ ఇచ్చాడు. ఇది అల్గారిథమ్ లోపం వల్ల జరిగిందన్నాడు. అయితే దీనిపై సింగర్ రాహుల్ వైద్య సెటైరికల్‌గా రియాక్ట్ అయ్యాడు. దీంతో వివాదం మరింత రాజుకుంది.అప్పట్లో ఓ ఈవెంట్‌లో పాట పాడుతూ అనుష్క శర్మ చేతికి ముద్దు పెట్టాడు రాహుల్ వైద్య. ఇది జరిగిన కొన్నాళ్లకు రాహుల్‌ను ఇన్‌స్టాలో బ్లాక్ చేశాడు కోహ్లీ. అది మనసులో పెట్టుకున్న రాహుల్ వైద్య.. తాజా కాంట్రవర్సీలో దూరాడు. ఇన్‌స్టాగ్రామ్ అల్గారిథమ్ కోహ్లీని బ్లాక్ చేసిందేమోనంటూ విరాట్ ఫ్యాన్స్‌ను తీవ్రంగా రెచ్చగొట్టేలా కామెంట్ చేశాడు. ఇదే సమయంలో అప్పట్లో అనుష్క చేతికి రాహుల్ కిస్ ఇచ్చిన వీడియో నెట్టింట వైరల్ కాసాగింది. దీంతో అతడిపై కోహ్లీ ఫ్యాన్స్ ఆవేశంతో ఊగిపోతున్నారు. రాహుల్ వైద్యను నెట్టింట ఏకిపారేస్తున్నారు. కోహ్లీ పైనే సెటైర్ వేస్తావా.. అంటూ సీరియస్ అవుతున్నారు. అనుష్క వీడియో కావాలనే బయటకు తెచ్చావంటూ గరంగరం అవుతున్నారు. ఈ కాంట్రవర్సీకి ఎప్పుడు ఫుల్‌స్టాప్ పడుతుందో చూడాలి.

## పాక్‌కు ఇచ్చిపడేసిన సానియా మీర్జా.. ఇది కదా కావాల్సింది..

పహల్గాం అటాక్‌కు రివేంజ్ తీర్చుకుంది భారత్. పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 టెర్రరిస్ట్ క్యాంపులపై సక్సెస్‌ఫుల్‌గా అటాక్స్ చేసింది. ఉగ్ర స్థావరాలపై క్షిపణి దాడులు చేసి జైషే మహ్మద్, లష్కరే తొయిబా లాంటి టెర్రర్ సంస్థలను చావుదెబ్బ తీసింది. భారత్ పేరు చెబితే గజగజ వణికేలా చేసింది. మెరుపు దాడులతో వందలాది మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాయి భారత భద్రతా బలగాలు. దీంతో మోదీ ప్రభుత్వంతో పాటు సెక్యూరిటీ ఫోర్సెస్‌పై నలువైపులా ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. తాజాగా టెన్నిస్ లెజెండ్ సానియా మీర్జా కూడా ఆపరేషన్ సిందూర్‌పై



స్పందించింది. ఇంతకీ ఆమె ఏం చెప్పిందో ఇప్పుడు తెలుసుకుందాం..ఇదీ భారత్ అంటే..ఒక్క ఫొటోతో భారత్ తన మెసేజ్ ఏంటో గట్టిగా చాటిచెప్పిందని సానియా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఒక దేశంగా మనమేంటో అందరికీ సుస్పష్టం చేశామంటూ ఆపరేషన్ సిందూర్ వివరాలను వెల్లడించిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఫొటోను సానియా షేర్ చేసింది. ఇదీ భారత్ అంటే అని రాసుకొచ్చింది. కాగా, ఆపరేషన్ సిందూర్ గురించి భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళలు వివరించడం హైలైట్‌గా మారింది. గురిపెట్టి ఉగ్ర స్థావరాలపై జరిపిన క్లిష్టమైన ఆపరేషన్ గురించి సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్ దేశ ప్రజలకు చక్కగా వివరించారు. ఇందులో సోఫియా ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తి. వ్యోమిక సిక్కు వర్గానికి చెందిన వారు. వీళ్లతో పాటు అదే వేదిక మీద పాల్గొన్న విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఒక కశ్మీరీ పండిట్ కావడం విశేషం. అందుకే పహల్గాంలో టెర్రరిస్టులు మతం అడిగి మరీ కాల్చిచంపడాన్ని ఎత్తిచూపుతూ.. ఇండియాలో ఐక్యతను చాటిచెప్పేలా సానియా మీర్జా ఈ పోస్ట్ చేసిందని అర్థమవుతోంది.ఒక్క పోస్ట్‌తో..సానియా పోస్ట్ చూసిన నెటిజన్స్.. ఇది కదా కావాల్సింది అని అంటున్నారు. ఉగ్రవాదం పీచ అణచడంతో పాటు పాకిస్థాన్ ఆట కట్టించేందుకు భారత భద్రతా దళాలు చేస్తున్న పోరాటానికి సానియా అండగా నిలవడం అభినందనీయమని అంటున్నారు. సామాన్య ప్రజలతో పాటు సానియా లాంటి సెలెబ్రిటీల మద్దతు ప్రభుత్వానికి, సైనికులకు అవసరమని చెబుతున్నారు. అందరూ అండగా ఉంటే సర్కార్-సోల్జర్స్ తమ పని తాము చేసుకుపోతారని కామెంట్స్ చేస్తున్నారు. సానియా ఒక్క పోస్ట్‌తో పాక్‌కు ఇచ్చిపడేసిందని ప్రశంసిస్తున్నారు.

## ఆల్‌టైమ్ రికార్డ్ మిస్.. ఎంతపని చేశావ్ రోహిత్..



కళ్లు తెరిచి చూసేలోపు బుల్లెట్ వేగంతో బౌండరీ లైన్‌కు బంతులు పంపిస్తూ, రెప్పపాటులో స్టాండ్స్‌లోకి సిక్సుల్ని డెలివరీ చేస్తూ టెస్టుల్ని టీ20లుగా మలిచేసిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. ఆల్రెడీ టీ20ల నుంచి తప్పుకున్న హిట్‌మ్యాన్.. ఇక మీదట వన్డేల్లో మాత్రమే కొనసాగుతానని తాజాగా స్పష్టం చేశాడు. దీంతో లాంగ్ ఫార్మాట్‌లో రోహిత్ ఆడిన అద్వితీయ ఇన్నింగ్స్‌లను అంతా గుర్తుచేసుకుంటున్నారు. అదే టైమ్‌లో టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి రోహిత్ అన్యాయం చేశాడని.. ఒక్క పనితో అనవసరంగా వరల్డ్ రికార్డ్ మిస్ చేశాడని అంటున్నారు. మరి.. ఏంటా రికార్డు అనేది ఇప్పుడు చూద్దాం..రేర్ ఫీట్ మిస్..దాదాపు దశాబ్దంన్నరకు పైగా టీమిండియాకు సేవలు అందిస్తూ వస్తున్నారు రోహిత్-కోహ్లీ. మూడు ఫార్మాట్లలోనూ కలసి ఆడుతూ భారత జట్టుకు మూలస్తంభంగా మారారు. ఈ క్రమంలో పర్సనల్ రికార్డ్సే కాకుండా ఇద్దరూ కలసి సంయుక్తంగా పలు మైల్‌స్టోన్స్ అందుకున్నారు. టీ20లు, వన్డేలు, టెస్టుల్లో ఎన్నో మ్యాచుల్లో కలసి బ్యాటింగ్ చేశారు. అయితే ఓ రేర్ ఫీట్ మిస్ చేసుకున్నారు. వీళ్లిద్దరూ కలసి టెస్టుల్లో ఇప్పటివరకు సంయుక్తంగా 999 పరుగులు చేశారు. ఇంకో పరుగు జోడించి ఉంటే వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేసేవారు.ఒక్క పరుగు చేసుంటే..టెస్టులు, వన్డేలు, టీ20లు.. ఇలా 3 ఫార్మాట్లలోనూ కలిపి 1,000 రన్స్ పార్ట్‌నర్‌షిప్స్ చేసిన జోడీ ఒక్కటీ లేదు. రోహిత్-కోహ్లీ కలసి బ్యాటింగ్ చేస్తూ వన్డేల్లో 5315 పరుగులు, టీ20ల్లో 1350 పరుగులు, టెస్టుల్లో 999 పరుగులు చేశారు. లాంగ్ ఫార్మాట్‌లో ఇంకా 1 రన్ జోడించి ఉంటే అన్ని ఫార్మాట్లలోనూ 1000 పరుగుల పార్ట్‌నర్‌షిప్స్ నమోదు చేసిన తొలి జోడీగా ఆల్‌టైమ్ రికార్డ్ క్రియేట్ చేసేవారు. కానీ రోహిత్ అనూహ్య రిటైర్మెంట్‌తో ఆ అవకాశం లేకుండా పోయింది. దీంతో అరుదైన ఫీట్ మిస్ అయిందని సోషల్ మీడియాలో నెటిజన్స్ వాపోతున్నారు. ఎంత పని చేశావ్ రోహిత్.. అని కామెంట్స్ చేస్తున్నారు. ఇదొక్కటీ రీచ్ అయి ఉంటే ఎప్పటికీ చెక్కుచెదరనిదిగా ఉండిపోయేదని చెబుతున్నారు.

## మే 11న ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్.. అహ్మదాబాద్‌కు తరలింపు

ఎఖఒ 2025: మే 11న ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్.. అహ్మదాబాద్‌కు తరలింపున్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఎఖఒ 2025)లో భాగంగా పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య మే 11వ తేదీన జరగాల్సిన మ్యాచ్ వేదికను మార్చారు. ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్ ను .. అహ్మదాబాద్‌కు మారుస్తున్నట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో వెల్లడించింది. లాజిస్టిక్స్ కారణాల వల్ల వేదికను మార్చినట్లు పేర్కొన్నారు. గుజరాత్ క్రికెట్ సంఘం కార్యదర్శి అనిల్ పటేల్ దీనికి సంబంధించిన విషయాన్ని ధ్రువీకరించారు. బీసీసీఐ మమ్మల్ని రిక్వెస్ట్ చేసిందని, దాన్ని అంగీకరించామని ఆయన తెలిపారు.ముంబై ఇండియన్స్ జట్టు ఇవాళ అహ్మదాబాద్‌కు వస్తోందని, ఇక పంజాబ్ కింగ్స్ ప్రయాణ ప్రణాళికలు త్వరలో తెలుస్తాయని పటేల్ వెల్లడించారు. గురువారం రోజున ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడనున్నది. ఈ మ్యాచ్ యధావిధిగా జరగనున్నది. ఇండోపాక్ సరిహద్దుల్లో షెల్లింగ్ జరుగుతున్న నేపథ్యంలో.. ఉత్తర, పశ్చిమ నగరాల్లో ఉన్న విమానాశ్రయాలను మూసివేశారు. కొన్నింటిలో ఆలస్యంగా విమానాలు నడుస్తున్నాయి. మిలిటరీ దాడుల నేపథ్యంలో ధర్మశాల విమానాశ్రయంలో కమర్షియల్ విమానాలను రద్దు చేశారు.



# మహిళలకంటే పురుషులు ఎత్తు ఎందుకు ఉంటారో తెలుసా..?



సాధారణంగా మహిళల కంటే పురుషులు ఎందుకు ఎత్తు ఉంటారనే విషయం అందరికి తెలిసిందే. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గమనించిన ఒక సాంప్రదాయక లైంగిక ద్విరూపత. ఈ వ్యత్యాసం జన్యుపరమైన కారకాలు, హార్మోన్ల ప్రభావం మరియు పోషణ వంటి అనేక అంశాల కారణంగా ఏర్పడుతుంది.పురుషుల్లో టెస్టోస్టిరోన్ అనే హార్మోన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలను కొంతవరకు నియంత్రిస్తుంది.ఎత్తు పెరుగుదలలో జన్యువుల పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. తల్లిదండ్రుల ఎత్తు, కుటుంబ చరిత్ర వంటివి ఎత్తును నిర్ణయించడంలో పాత్ర వహిస్తాయి.ఆరోగ్యకరమైన ఆహారం, ముఖ్యంగా కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎముకల పెరుగుదలకు అవసరం.క్రమమైన వ్యాయామం ఎముకలను బలపరుస్తుంది మరియు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అయితే ఇది ఒక సాధారణీకరణ మాత్రమే.  రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? అయినప్పటికీ, ఈ సాధారణీకరణ అన్ని మహిళలు మరియు అన్ని మగవారికి వర్తించదు. అంటే కొంతమంది మహిళలు కొంతమంది పురుషుల కంటే ఎత్తుగా ఉండవచ్చు. ఇది జన్యుపరమైన వైవిధ్యాలు, జీవనశైలి మరియు ఆరోగ్య పరిస్థితుల వంటి అనేక కారకాల వల్ల సంభవిస్తుంది.ఎత్తు మన జీవితకాలంలో మారుతూ ఉంటుంది. బాల్యంలో వేగంగా పెరుగుదల జరుగుతుంది, కానీ యుక్తవయసులో పెరుగుదల నెమ్మదిగా ఉంటుంది. వృద్ధాప్యంలో ఎముకలు కుంచించుకోవడం వల్ల ఎత్తు తగ్గుతుంది. మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి  వ్యక్తి నుండి జన్యువులు, పోషణ, జీవనశైలి వంటి అనేక కారణాలు ఎత్తును ప్రభావితం చేస్తాయి.మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎత్తు ఒకరి విలువను నిర్ణయించదు. ఎత్తు కంటే ఆరోగ్యం, తెలివితేటలు, మంచితనం వంటి గుణాలు ఎంతో ముఖ్యమైనవి.మహిళలకంటే పురుషులు సాధారణంగా ఎత్తుగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే, ప్రతి వ్యక్తి వేరు మరియు అనేక అంశాలు ఎత్తును ప్రభావితం చేస్తాయి.

# మద్యం తాగేటప్పుడు స్టఫ్ తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి

మద్యం తాగడం అనేది ఈరోజుల్లో చాలా సాధారణమైపోయింది. వీకెండ్ పార్టీలంటూ, పబ్ లంటూ.. ఇలా యువత రకరకాల పేర్లతో పార్టీలు చేసుకుంటూ ఆ పార్టీల్లో మద్యం తీసుకోవడానికి అలవాటుపడుతున్నారు. వారానికోసారేకదా అని ప్రారంభంలో అనుకుంటున్నారు.. తర్వాత అది వ్యసనంగా మారిపోతోంది. కొందరికైతే మద్యం లేకపోతే రోజు గడవదు అని చెప్పొచ్చు. మద్యం తాగేటప్పుడు మధ్యమధ్యలో ఏదో ఒకటి తింటుంటారు. మద్యం రుచి నచ్చకపోవడంవల్ల, అది చేదుగా ఉండటంవల్ల రుచి కోసం ఇలా చేస్తుంటారు. అసలు ఇలా స్టఫ్ తీసుకోవడానికి గల కారణాలేమిటనే విషయాన్ని తెలుసుకుందాం. మంచింగ్‌కు ప్రధాన కారణాలు రుచిని మెరుగుపరచడం... కొంతమందికి మద్యం రుచి నచ్చకపోవచ్చు. ఈ కారణంగా రుచిని మెరుగుపరచడానికి మంచింగ్ చేస్తారు. ఉదాహరణకు బీర్‌తో పాటు చిప్స్ లేదా పప్పులు తింటారు. మద్యం ప్రభావాన్ని వేగంగా అనుభవించడం... కొందరు మంచింగ్ చేయడం వల్ల మద్యం వేగంగా శరీరంలోకి చేరి, మత్తు త్వరగా వస్తుందని భావిస్తారు. కడుపు నిండుగా ఉండేలా చేయడం... ఖాళీ కడుపుతో మద్యం తాగితే త్వరగా మత్తు వచ్చే అవకాశం ఉంటుంది. దీన్ని నివారించడానికి కొంతమంది మంచింగ్ చేస్తారు. సాంస్కృతిక కారణాలు... కొన్ని సమాజాల్లో మద్యం తాగేటప్పుడు మంచింగ్ చేయడం ఒక సాంస్కృతిక ఆచారంగా ఉంటుంది. ఆకలిని తీర్చడం... కొంతమందికి మద్యం తాగేటప్పుడు ఆకలి వేస్తుంది. దీన్ని తీర్చడానికి మంచింగ్ చేస్తారు.  రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? మంచింగ్‌కు ఉపయోగించే ఆహారాలు పప్పులు... ఇవి క్రంచీగా ఉండటంతో మద్యం తాగేటప్పుడు మంచి అనుభూతిని కలిగిస్తాయి. పిజ్జా, బర్గర్లు... ఇవి భారీగా ఉండటంతో కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. చాక్లెట్... చాక్లెట్‌లో ఉండే చక్కెర మద్యం యొక్క చేదు రుచిని తగ్గిస్తుంది. పండ్లు, కూరగాయలు... ఇవి ఆరోగ్యకరమైన ఎంపిక.మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి  మంచింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు కాలేయం దెబ్బతింటుంది... మద్యం తాగడం వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో పాటు మంచింగ్ చేస్తే ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది. బరువు పెరుగుదల... మంచింగ్‌లో ఎక్కువ కేలరీలు ఉంటాయి. దీని వల్ల బరువు పెరుగుతారు. జీర్ణ సమస్యలు... కొన్ని రకాల ఆహారాలు మద్యంతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. హ్యాంగోవర్... మంచింగ్ చేయడం వల్ల హ్యాంగోవర్ సమస్య మరింత తీవ్రమవుతుంది.



# పెదవుల రంగును బట్టి మీ ఆరోగ్య సమస్యలు తెలుసుకోవచ్చు!

పెదవులు మన ముఖానికి అందాన్ని ఇచ్చే అవయవాలే కాదు, మన ఆరోగ్యం గురించి కూడా చాలా చెబుతాయి. సాధారణంగా ఆరోగ్యకరమైన పెదవులు మృదువుగా, గులాబీ రంగులో ఉంటాయి. అయితే, పెదవుల రంగులో మార్పులు చోటుచేసుకోవడం, కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉండొచ్చు. పెదవుల రంగును గమనించడం ద్వారా శరీరంలో జరుగుతున్న మార్పులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. 1. పెదవుల రంగు ప్లగా ఉండడం: పెదవులు ఎర్రగా కాకుండా తెల్లగా కనిపించడం శరీరంలో ఆరోగ్య సమస్యల సూచనగా ఉంటుంది. ముఖ్యంగా రక్తహీనత (అనీమియా) ఉన్నవారిలో ఈ పరిస్థితి కనిపించవచ్చు. రక్తంలో హెమోగ్లోబిన్ స్థాయిలు తగ్గినప్పుడు, శరీరం లో ఆమ్లజనక పంపిణీ తగ్గి, పెదవులు తెల్లగా మారతాయి. ఇది శరీరానికి తగిన పోషకాలు అందటం లేదనేది స్పష్టంగా సూచిస్తుంది. జీవితంలో అతన్ని ఎప్పటికీ వదులుకోను: సమంత షాకింగ్ కామెంట్స్ 2. నీలం లేదా ఊదా రంగు పెదవులు: పెదవులు నీలం లేదా ఊదా రంగులోకి మారడం సిర్యానోసిస్ అనే సమస్యకు సంకే తం. ఇది రక్తంలో ఆమ్లజనక స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చోటుచేసుకుంటుంది. గుండె, ఊపిరి తిత్తుల సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు లేదా రక్తప్రసరణలో ఆటంకం ఉన్నప్పుడు ఈ పరిస్థితి కనిపించవచ్చు. ఇది అత్యవసర వైద్య చికిత్స అవసరం ఉన్న పరిస్థితిగా పరిగణించబడుతుంది. 3. ముదురు



ఎర్రగా లేదా బూడిద రంగులో పెదవులు: ముదురు ఎర్ర లేదా బూడిద రంగు పెదవులు డీహైడ్రేషన్‌కు లేదా శరీర వేడి ఎక్కువగా ఉన్న సంకేతం కావొచ్చు. శరీరంలో తగిన మోతాదులో నీరు లేకపోతే, పెదవులు పొడిబారటమే కాకుండా రంగు మారుతాయి. అలాగే, ఇది బ్లడ్ ప్రెజర్ అసమతుల్యతకు కూడా సంకేతం కావొచ్చు. 4. ముదురు నల్లని చారలు: పెదవుల మీద ముదురు నల్లని చారలు ఉంటే, అది పొడిచర్మం లేదా అధిక సూర్యరశ్మి కారణంగా తలెత్తే చర్మ సమస్యల సూచన కావొచ్చు. అలాగే, ఇది కొంతమంది కోసం మెలనిన్ ఉత్పత్తి ఎక్కువగా ఉండే పరిస్థితి కావొచ్చు. కొన్నిసార్లు ఇది హార్మోనల్ మార్పులకు సంబంధించిన సమస్యలను కూడా సూచించవచ్చు. "పంచదారకు బదులుగా బెల్లం తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి" 5. పసుపు రంగు పెదవులు: పెదవులు పసుపు రంగులోకి మారడం యకృత్తు సమస్యలకు సంకేతం కావొచ్చు. జాండిస్  వల్ల ఇది జరుగుతుంది, ఇది బైలిరుబిన్ స్థాయిలు శరీరంలో అధికంగా ఉండటాన్ని సూచిస్తుంది. ఇది వెంటనే వైద్య సలహా అవసరం ఉన్న పరిస్థితి. 6. గులాబీ కన్నా ముదురు ఎరుపు: పెదవులు మామూలు గులాబీ కన్నా ఎక్కువ ఎర్రగా కనిపిస్తే, అది హైపర్ బ్లడ్ ఫ్లో లేదా శరీరంలో వేడి అధికంగా ఉన్న సంకేతం కావొచ్చు. ముఖ్యంగా శరీరంలో చక్రవాత సంబంధిత మార్పుల సంకేతంగా కూడా ఇది ఉండవచ్చు. పెదవుల రంగు మారడానికి కారణాలు: "రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా?" శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల పెదవులు పొడిగా మారి, రంగు మారడం జరుగుతుంది. శరీరంలో రక్తం తక్కువగా ఉండటం వల్ల పెదవులు లేతగా లేదా తెల్లగా మారవచ్చు. విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్ల లోపం కూడా పెదవుల రంగును ప్రభావితం చేస్తుంది.సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల పెదవులు పొడిగా మారి, వాపు రావచ్చు. ధూమపానం పెదవుల రంగును మార్చి, నల్లగా మార్చడానికి కారణమవుతుంది. కొన్ని రకాల మందులు పెదవుల రంగును మార్చవచ్చు. అంతే కాకుండా కొన్ని రకాల అంటువ్యాధులు కూడా పెదవుల రంగును ప్రభావితం చేస్తాయి. కొన్ని ఆహారాలు లేదా పదార్థాలకు అలెర్జీ ఉండటం వల్ల పెదవులు ఉబ్బిపోవచ్చు లేదా ఎర్రగా మారవచ్చు. పెదవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా? శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం వల్ల పెదవులు పొడిబారకుండా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి. ధూమపానం పెదవులకు హాని కలిగిస్తుంది. ఎండ నుండి పెదవులను రక్షించడానికి లిప్ బామ్‌తో పాటు సన్‌స్క్రీన్ కూడా వాడండి. పెదవులు పొడిబారకుండా ఉండటానికి లిప్ బామ్‌ను రోజూ వాడండి. పెదవుల రంగులో ఏదైనా మార్పు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెదవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# కళ్ళు ఆరోగ్యంగా ఉండాలా? అయితే ఇవి తినండి!



సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. అటువంటి కళ్ళ ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతూ చిన్న వయసు నుండి కళ్ళజోళ్ళు వాడాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే కంటి ఆరోగ్యం కోసం మంచి ఆహారాలను తీసుకుంటే అటువంటి ఇబ్బందులు లేకుండా కళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు అని డైటీషియన్లు చెబుతున్నారు. మరి కంటి ఆరోగ్యం కోసం తీసుకోవలసిన ఆహారాల విషయానికి వస్తే.. క్యారెట్లు క్యారెట్లలో బీటా కెరోటిన్ ఉంటుంది. విటమిన్ ఏ తో కూడి ఉంటుంది. ఇది మన కంటి ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ డైట్ ప్లాన్ లో క్యారెట్ లను చేర్చుకోవడం వల్ల రేచీకటి సమస్య నుంచి బయటపడతారు. దృష్టి సమస్యలు బాగా తగ్గుతాయి.  జగన్ సోదరుడికి కూటమి ప్రభుత్వం భారీ గిఫ్ట్..!! చేపలు చేపలలో ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ ఉంటాయి. చేపలు రెటీనా ఆరోగ్యానికి బాగా తోడ్పడతాయి. చేపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. బచ్చలి కూర బచ్చల కూర వంటి ఆకుకూరలలో కంటి ఆరోగ్యానికి మేలు చేసే బోలెడు పోషకాలు ఉంటాయి. లుటీన్ మరియు జియాక్సంతిన్ వంటివి, కెరోటినాయిడ్స్ వంటివి బచ్చలకూరలో ఉండడం వల్ల ఇవి మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గుడ్లు కోడిగుడ్లు జింక్ యొక్క అద్భుతమైన మూలం. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయి. జింక్ విటమిన్ ఏ ను కాలేయం నుండి రెటీనాకు రవాణా చేయడంలో సహాయపడుతుంది. కనుక గుడ్లు కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.  "చద్దన్నం తింటున్నారా? ముందు ఇది తెలుసుకోండి!" బ్లూ బెర్రీస్ కళ్ళు ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు బ్లూ బెర్రీస్ ని కూడా తీసుకుంటే మంచిది. ఇందులో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఒత్తిడిని అలసటను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది కంటిలోని సున్నితమైన రక్తనాళాలను కాపాడతాయి. మీ ఆహారంలో బ్లూ బెర్రీస్ ను భాగం చేసుకుంటే మంచిది.మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి   5 బ్రోకలీ బ్రోకలీ అనేది విటమిన్ సి, లుటిన్,జియాక్సంతిన్ మరియు బీటా కెరోటిన్ యొక్క పోషకాలతో ఇది కంటి ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. దృష్టి సంబంధిత సమస్యల ప్రమాదాన్ని బ్రోకలీ తగ్గిస్తుంది. చిలకడదుంపలు చిలకడదుంపలు బీటా కెరోటిన్ యొక్క అద్భుతమైన మూలం. ఇది మన కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చిలకడదుంపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అవసరమైన పోషకాహారం అందించినట్టు అవుతుంది. ఇది కంటి సమస్యలను బాగా తగ్గిస్తుంది. " హెయిర్ ఫాల్ బాధిస్తుందా? ఈ ఆహారాలతో జుట్టు రాలటం తగ్గుతుంది!" బాదం పప్పు ఇక బాదంపప్పులో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. బాదంపప్పును ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దృష్టిలోపాలు తగ్గి కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

శ్రీచక్ర
శుక్రవారం 09 మే 2025




# ఒకే ఫ్రేమ్ లో అమీర్, బన్నీ.. అంతా సెట్ అయిపోతుందా?



ఒకే ఫ్రేమ్ లో ఒకరి కన్నా ఎక్కువ మంది స్టార్ హీరోలు కనిపిస్తుంటే సినీ ప్రియులకు, అభిమానులకు పండుగే పండుగ. ఇప్పుడు అలాంటి ఫోటోనే సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఒకే ఫ్రేమ్ లో కనిపించారు. దీంతో ఆ పిక్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. తాజాగా అల్లు అర్జున్.. అమీర్ ఖాన్ ఆయన నివాసంలో కలిశారు. ముంబయి వెళ్లిన బన్నీ.. అమీర్ తో కాసేపు మాట్లాడినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో దిగిన ఫోటోనే ఇప్పుడు ట్రెండింగ్ లో నిలిచింది. అదే సమయంలో కొత్త చర్చలకు దారి తీసింది. ఇద్దరూ కలిసి మూవీ ఏమైనా ప్లాన్ చేస్తున్నారా అని నెటిజన్లు క్వశ్చన్ చేస్తున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కు అడుగు పడినట్లు ఉందని కొందరు సినీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు. ఆ సినిమాతో అల్లు అర్జున్ బాలీవుడ్ డెబ్యూ మూవీ చేస్తారని కూడా ఊహిస్తున్నారు. అయితే పుష్ప సిరీస్ చిత్రాలతో ఇప్పటికే అల్లు అర్జున్.. బీటౌన్ ను ఓ ఊపు ఊపేశారు. నెవ్వర్ బిఫోర్ రికార్డులను క్రియేట్ చేశారు. పుష్ప సీక్వెల్ తో అయితే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తన ఫ్యాన్ బేస్ ను కూడా వేరే లెవెల్ లో పెంచుకున్నారు. ఇప్పుడు అమీర్ ఖాన్ బ్యానర్ లో అల్లు అర్జున్.. తన డైరెక్ట్ హిందీ మూవీ చేస్తారని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. వాటిలో నిజమెంతో ఉందో తెలియదు కానీ.. నెట్టింట మాత్రం వైరల్ అవుతున్నాయి. అదే సమయంలో చాలా ఏళ్ల క్రితం అమీర్ ఖాన్ తో అల్లు అరవింద్ సినిమా చేసిన విషయం తెలిసిందే. ఆ సినిమా ఇప్పటికీ ఎవర్ గ్రీనే. ఆ సమయంలో అల్లు అర్జున్, అమీర్ ఖాన్ కు పరిచయం ఏర్పడింది. ఇద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉందట. అందులో భాగంగా ఇద్దరూ కలిసి ఉంటారని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా బన్నీ, అమీర్ మీట్.. ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వారి కాంబోలో సినిమా సెట్ అయితే మాత్రం అటు ఆడియన్స్ కు.. ఇటు అల్లు అభిమానులకు పెద్ద పండుగ అనే చెప్పాలి. ఇప్పటికే పుష్ప సిరీస్ చిత్రాలతో ఓ రేంజ్ లో అలరించిన ఆయన.. ఇప్పుడు మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఓకే చేసుకుంటే ఆనందానికి అవధులు ఉండవని చెప్పాలి. మరి చూడాలి ఏం జరుగుతుందో..

# దసరాకి వాళ్లు రెడీ అవుతున్నారా?



దసరా సీజన్ అంటే స్టార్ హీరోల సినిమాలు సహజం. ఇప్పటికే నటసింహ బాలకృష్ణ- మెగాస్టార్ చిరంజీవి దసరా బరిలో ఉన్నట్లు కనిపిస్తుంది. బాలయ్య 'అఖండ 2 శివతాండవం'తో విధ్వంసం సృష్టించడానికి రెడీ అవుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఆ సీజీన్ మిస్ కాకూడదని స్ట్రాంగ్ గా ఫిక్సై పని చేస్తుంది టీమ్. సరిగ్గా ఇదే సమయంలో చిరు 'విశ్వంభర' కూడా అదే సీజన్ ఎన్ క్యాష్ చేసుకోవాలని చూస్తుంది. ఎలాగూ ఆలస్యమైంది. కొన్ని నెలలు అగితే మంచి సీజన్ దొరుకుతుందని దసరా కోసం వెయిట్ చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. వీళ్లిద్దరితో పాటు తాజాగా మరో ముగ్గురు స్టార్ హీరోలు కూడా పోటీగా బరిలోకి దిగడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శతకత్వంలో 'రాజాసాబ్' షూటింగ్ నత్తనడకన సాగు తున్న సంగతి తెలిసిందే. చిత్రీకరణ ముగింపు దశకు చేరుకన్న నేపథ్యంలో దసరా వరకూ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసి రిలీజ్ చేస్తే బాగుంటుందనే ఆలోచనలో ఉన్నారుట యూవీ నిర్మాతలు. అలాగే కోలీవుడ్ స్టార్ ధనుష్ నటిస్తోన్న 'ఇడ్లీ కడై' ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ అనివార్య కారణాలతో వాయిదా పడటంతో ధనుష్ కూడా దసరా అయితే బాగుంటుందని టీంతో డిస్కషన్స్ చేస్తున్నాడుట. అక్టోబర్ 1న రిలీజ్ చేస్తే బాగుంటుందని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. అలాగే కన్నడ స్టార్ రిషబ్ శెట్టి స్వీయా దర్శకత్వంలో 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని కూడా దసరాకే రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారట. గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న రిలీజ్ చేయాలని ఆ తేదీని పరిశీలిస్తున్నారుట. బాలయ్య సినిమా తొలుత సెప్టెంబర్ అను కున్నారు. కానీ దసరా ముందు పెట్టుకుని సెప్టెంబర్ ఎందుకని పున పరిశీలించి దసరాకి ఫిక్సైనట్లు తెలుస్తోంది.

# సామ్- కీర్తి.. ఏడేళ్ల క్రితం మొదలైంది!



పరిశ్రమలో స్నేహాలు టెంపరరీ అని అంటారు కానీ, అందుకు భిన్నంగా గొప్ప స్నేహాన్ని కొనసాగించే నటీనటులు కూడా ఉన్నారు. 'మహానటి' చిత్రంలో కలిసి నటించిన కీర్తి సురేష్- సమంత మధ్య స్నేహం గురించి ఎంత చెప్పినా తక్కువే. సావిత్రి పాత్రలో తన అత్యుత్తమ నట ప్రదర్శనతో జాతీయ ఉత్తమ నటిగా అవార్డ్ అందుకున్న కీర్తి, అదే సినిమాలో జర్నలిస్టు పాత్రలో నటించిన సమంత ప్రదర్శనపైనా ప్రశంసలు కురిపించింది. ఇక సమంత, కీర్తి స్నేహం ఏడేళ్లుగా కొనసాగుతోంది. ఆ ఇద్దరూ ఒకరి సినిమాల్ని ఒకరు ప్రమోట్ చేస్తారు. బర్త్ డేలు, వెడ్డింగ్ డేలు, ఇతర ఈవెంట్లను కలిసి సెలబ్రేట్ చేసుకున్న సందర్భాలున్నాయి. కొత్త సంవత్సర వేడుకల కోసం విదేశాలలో మీట్ అండ్ గ్రీట్ లను ఆస్వాధించారు. అదంతా సరే కానీ, ఇప్పుడు కీర్తి సురేష్ తన బెస్ట్ ఫ్రెండ్ సమంతకు విషెస్ చెప్పిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. కీర్తి ఎర్రచీరలో అదిరిపోయే స్టెప్పులు వేస్తూ, ఫేస్ బుక్ లో ఒక వీడియోని షేర్ చేసింది. ఈ వీడియోతో పాటు సమంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్'కి శుభాకాంక్షలు తెలింది. ఈ బ్యానర్ లో శుభం సినిమా గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించింది. ఏడేళ్ల క్రితం 'మహానటి' స్పెషల్ మూవీ రిలీజైన సమయంలోనే సమంత సొంత బ్యానర్ ప్రారంభించి తొలి అడుగు వేసిందని కూడా కీర్తి గుర్తు చేసింది. నాటి సెలబ్రేషన్ ఇంకా తన మనసులో అలాగే గుర్తుండిపోయిందని కూడా అద్భుతమైన స్టెప్పులు వేస్తూ స్పెషల్ వీడియో ద్వారా గుర్తు చేసింది. కీర్తి విషెస్ కి బెస్ట్ ఫ్రెండ్ సమంత స్పందించాల్సి ఉంది. కీర్తి సురేష్ ఇటీవలే తన స్నేహితుడిని పెళ్లాడి లైఫ్ లో సెటిలైన సంగతి తెలిసిందే. పెళ్లి తరవాతా నటనలో కొనసాగుతోంది. సమంత, నాగచైతన్యతో బ్రేకప్ తర్వాత తన కెరీర్ జర్నీని కొనసాగిస్తోంది. నటిగా, నిర్మాతగా తన ప్రయత్నాల్లో తాను ఉంది. నిర్మాతగా ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తోంది. నిర్మాతగా తొలి మూవీ శుభం ఈనెల 9న విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే.

# హరిహర వీరమల్లు.. ఈ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్లే!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా షూటింగ్ ఆలస్యం గత కొన్నేళ్లుగా అభిమానులను నిరాశపరిచింది. 2020లో మొదలైన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా, కోవిడ్ మహమ్మారి, పవన్ రాజకీయ బాధ్యతల కారణంగా ఎన్నోసార్లు వాయిదా పడింది. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. క్రిష్ జగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం 17వ శతాబ్దం మొఘల్ సామ్రాజ్య




నేపథ్యంలో సాగుతుంది. ఫైనల్ గా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ తన షూటింగ్‌ను పూర్తి చేశాడు. ఐదు రోజుల్లో ముగియాల్సిన వర్క్‌ను కేవలం రెండు రోజుల్లోనే ఫినిష్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ వేగంతో సినిమా నిర్మాణం ముగిసినట్లు టీమ్ ప్రకటించింది. ఈ సినిమా కోసం ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తుండగా, నిధి అగర్వాల్, బాబీ డియోల్, నర్గీస్ ఫాక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏదేమైనా ఫైనల్ గా షూటింగ్ వార్త అభిమానుల్లో జోష్ నింపింది. మొదట సినిమాను సమ్మర్ మధ్యలోనే రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకున్నారు. మే 9న రిలీజ్ చేయాలని ప్లాన్ చేసినా, అది కుదరలేదు. ఆ తర్వాత మే 30న రిలీజ్ చేయాలని భావించినా, ఆ డేట్ కూడా వర్కవుట్ కాలేదు. ఇప్పుడు జూన్‌లో కచ్చితంగా రిలీజ్ చేయాలని టీమ్ ఫిక్స్ అయింది. ఈ సినిమా సమ్మర్ ఎండింగ్ లో అభిమానులకు పెద్ద ట్రీట్‌గా నిలవనుంది. ప్రస్తుతం నిర్మాత ఎ.ఎం. రత్నం ప్లాన్ ప్రకారం, సినిమా రిలీజ్ డేట్ జూన్ 12గా ఫిక్స్ అయినట్లు సమాచారం. ఇదివరకే ఎప్పటికప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫినిష్ చేసిన టీమ్, ఇప్పుడు పవన్ డబ్బింగ్ చెప్పే పనిని పూర్తి చేస్తే, జెట్ స్పీడ్‌లో మిగతా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా ఫినిష్ అవుతుందని అంటున్నారు.



# జెట్ స్పీడ్ లోనే రవితేజ న్యూ కాంబో!

మాస్ మహారాజ్ రవితేజ ఎప్పుడూ కూడా వైవిధ్యమైన కథలతో అభిమానులను అలరించేందుకు ప్రయత్నిస్తాడు. 'క్రాక్', 'ధమాకా' సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్న రవితేజ, తన స్టైల్‌లో మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో బాక్సాఫీస్ షేక్ చేశాడు. కానీ, ఈ మధ్య కొన్ని సినిమాలు అతని ఇమేజ్‌కు తగ్గట్టుగా లేకపోవడంతో డిజాస్టర్స్‌గా మిగిలాయి. 'రావనసుర', 'టైగర్ నాగేశ్వరరావు', 'ఈగల్', 'మిస్టర్ బచ్చన్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో రవితేజ తన కొత్త సినిమాలతో మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు. ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా రవితేజ ఇమేజ్‌కు తగ్గట్టుగా మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో రిలీజ్ కానుంది. ఈ సినిమాతో రవితేజ మళ్లీ బాక్సాఫీస్ వద్ద సందడి చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. మాస్ జాతర సినిమా తర్వాత రవితేజ కొత్త ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, రవితేజ కిషోర్ తిరుమలతో ఓ కొత్త సినిమా స్టార్ట్ చేయబోతున్నాడు. ఈ సినిమా షూటింగ్ జూన్ 3, 2025 నుంచి మొదలవుతుందని టాక్. ఈ ప్రాజెక్టుని కూడా మాస్ రాజా జెట్ స్పెస్ లోనే ఫినిష్ చేసి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలని చూస్తున్నారట. ఇక 'చిత్రలహరి', 'రెడ్' సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిషోర్ తిరుమల, ఈ సినిమాలో రవితేజతో ఓ ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీసుకొస్తున్నాడు. ఈ సినిమాకు కూడా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. ఈ కాంబో అభిమానులకు మంచి ట్రీట్ ఇవ్వనుందని అంటున్నారు. సినిమా కథ వివరాలు ఇంకా బయటకు రాలేదు, కానీ ఇది రవితేజ స్టైల్‌లో మాస్, కామెడీ, యాక్షన్ ఎలిమెంట్స్‌తో నిండి ఉంటుందని టాక్. ఈ సినిమా కోసం రవితేజ ఓ కొత్త లుక్‌లో కనిపించనున్నాడని, కిషోర్ తిరుమల అతని ఎనర్జీని సరైన విధంగా వాడుకునేలా స్క్రిప్ట్ రెడీ చేశాడని సమాచారం. ఈ సినిమా రవితేజ ఇమేజ్‌ను మళ్లీ బూస్ట్ చేసే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు. మొత్తంగా, రవితేజ గత డిజాస్టర్స్ నుంచి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తున్నాడు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**